RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 77, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 29 - జూన్ - 2025 , వెల రూ.5/-

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. చివరి మృతదేహం గుర్తింపు

- 260కి చేరిన మొత్తం మృతుల సంఖ్య
- మృతుల్లో 19 మంది స్థానిక నివాసితులు
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తి
- చివరి మృతుడు కచ్ ప్రాంత వాసిగా నిర్ధారణ
- రికార్డు స్థాయిలో రెండు వారాల్లోనే ప్రక్రియ పూర్తి

ఢిల్లీ: అహ్మదాబాద్‌లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించి ఒక ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 12న జరిగిన ఈ దుర్ఘటనలో


2

మరణించిన ప్రయాణికులలో చివరి మృతదేహాన్ని అధికారులు శుక్రవారం రాత్రి గుర్తించారు. దీంతో ఈ ప్రమాదంలో మరణించిన వారి మొత్తం సంఖ్య 260కి చేరినట్టు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ ప్రక్రియతో మృతులందరి గుర్తింపు పూర్తయినట్లయింది. అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాకేష్ జోషి ఈ వివరాలను వెల్లడించారు. "విమాన ప్రమాదంలో మరణించిన

# హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి

- 'ఎన్ కన్వెన్షన్' తొలగించాక నాగార్జున ప్రభుత్వానికి 2 ఎకరాలు అప్పగించారు!: రేవంత్ రెడ్డి కితాబు
- కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత
- కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదన్న ముఖ్యమంత్రి
- కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం


2లో

హైదరాబాద్: ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించగా, ఆ తర్వాత ఆయన స్వయంగా స్పందించి చెరువుకు ఆనుకొని ఉన్న రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి నగర అభివృద్ధికి నిజమైన హీరోగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. శనివారం నాడు పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ఎలాంటి ఆటంకాలనైనా అధిగమిస్తామని, కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి


2లో

### చంద్రబాబు, పవన్ మద్దతుతో మోదీ ధీమాగా ఉన్నారు: షర్మిల

- పోలవరం ఎత్తు తగ్గించడంపై ఏపీ ఎంపీలు మౌనంగా ఉన్నారని షర్మిల విమర్శ
- ఎంపీల్లో ప్రశ్నించే ఒక్క మగాడూ లేరంటూ ఘాటు వ్యాఖ్యలు
- రాహుల్ ప్రధాని అయితేనే విభజన హామీలు నెరవేరుతాయని స్పష్టీకరణ

### ఆన్ లైన్ మోసాలు పెరిగాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


2

- విజయవాడలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత
- సీసీ కెమెరాల ఏర్పాటుతో రాష్ట్రంలో నేరాలు తగ్గాయన్న మంత్రి
- టెక్నాలజీ వాడకంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుందని ప్రశంస
- ప్రతి గ్రామం, వీధి నిఘా నీడలోకి తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి

## పీవీకి నివాళి అర్పించిన చంద్రబాబు, లోకేశ్


2లో

- మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా నివాళులు
- ఘనంగా స్మరించుకున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- దేశ గతిని మార్చిన ఆర్థిక సంస్కరణల రూపకర్త అని చంద్రబాబు ప్రశంస

### కోదండరాం, ప్రియాంక గాంధీలకు కూడా ఉద్యోగాలు వచ్చాయి: హరీశ్ రావు


2లో

- కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్న హరీశ్ రావు
- జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చి 'దగా క్యాలెండర్' అమలు చేస్తున్నారని విమర్శ
- నిరుద్యోగుల 'ఛలో సచివాలయం'కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని స్పష్టీకరణ
- తమ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేసిన హరీశ్ రావు
- అసెంబ్లీలోనూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని వెల్లడి

### ఆర్టికల్ 370 అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం - జస్టిస్ బీఆర్ గవాయ్


2లో

ఢిల్లీ: ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో రాజ్యాంగ ప్రవేశిక పార్క్ ప్రారంభోత్సవంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఒకే రాజ్యంగం అవసరమన్నారు. దేశంలో ఒకే రాజ్యాంగం అమలయ్యేలా ఆర్టికల్ 370ని తొలగించాలని పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు.

### భారత గూఢచార సంస్థ 'రా' కొత్త చీఫ్ గా పరాగ్ జైన్


2లో

- 'రా' తదుపరి చీఫ్ గా పరాగ్ జైన్ నియామకం
- ప్రస్తుత చీఫ్ రవి సిన్హా స్థానంలో బాధ్యతలు
- రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న జైన్


2లో

### హైదరాబాద్‌లో వాహనదారులకు గుడ్ న్యూస్.. పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం

- కొండాపూర్ - ఓఆర్ఆర్‌ను కలిపే పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- గచ్చిబౌలి జంక్షన్ వద్ద భారీగా తగ్గనున్న ట్రాఫిక్ రద్దీ
- హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగుపడిన కనెక్టివిటీ


2

### తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

- బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు
- రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నేడు నోటిఫికేషన్

## తెలంగాణకు అమిత్ షా..

- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటన
- నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు
- జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు.


వివరాలు 2లో..

ఢిల్లీ: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. అమిత్‌షా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టారు.

పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

తన అధికారిక పర్యటనలో భాగంగా, షా మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయంలో

## ఏపీలో మహిళలకు ఫ్రీ బస్సు పథకంపై చంద్రబాబు కీలక ఆదేశాలు..!

- సూపర్ సిక్స్ పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలన్నారు
- ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.


వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే సూపర్ సిక్స్ పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమలు చేస్తామంటూ ఇప్పటికే ప్రకటించిన సీఎం చంద్రబాబు.. ఇవాళ దీనిపై ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం సాఫీగా అమలు చేసేందుకు వీలుగా వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే పథకంలో భాగంగ చేపట్టాల్సిన కార్యక్రమాలపై కీలక ఆదేశాలు ఇచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశా



ఎట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలన్నారు. ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి, ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. సమర్థత పెంచుకోవాలని కోరారు.

### ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల సాయం.. వార్తలను కొట్టిపారేసిన ట్రంప్


2లో

- ఇరాన్ పౌర అణు కార్యక్రమానికి అమెరికా ఆర్థిక సాయంపై కథనాలు
- 30 బిలియన్ డాలర్లు ఇస్తోందన్న ప్రచారాన్ని ఖండించిన ట్రంప్
- ఈ వార్తలను 'ఫేక్ న్యూస్'గా అభివర్ణించిన అమెరికా అధ్యక్షుడు

## ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల సాయం..
# వార్తలను కొట్టిపారేసిన ట్రంప్

ఢిల్లీ: ఇరాన్ పౌర అణు కార్యక్రమానికి మద్దతుగా అమెరికా సుమారు 30 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధమైందంటూ అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ నిరాధారమైనవని ఆయన కొట్టిపారేశారు. ఇదంతా 'ఫేక్ న్యూస్ మీడియా' సృష్టిస్తున్న కల్పిత కథనమని ఆయన మండిపడ్డారు. ఇటీవల ఓ ప్రముఖ వార్తా సంస్థ ప్రచురించిన కథనం ఈ ప్రచారానికి కారణమైంది. ఇరాన్‌తో కొత్త దౌత్య ఒప్పందం కోసం ట్రంప్ కార్యవర్గం ప్రయత్నిస్తోందని ఆ కథనంలో పేర్కొన్నారు. దీని ప్రకారం పశ్చిమాసియాలోని ఇరాన్‌కు చెందిన మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడులు జరిపిన తర్వాత, శ్వేతసౌధంలో కీలక సమావేశం జరిగినట్లు తెలిసింది. ఈ భేటీలో ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో పాటు పలు గల్ఫ్ దేశాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారని కథనం వివరించింది. ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే కొందరు ప్రతినిధులు ఇరాన్‌లోని కీలక నేతలతో ఫోన్‌లో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఇరాన్ పౌర అణు కార్యక్రమాన్ని పునరుద్ధరించేందుకు 20 నుంచి 30 బిలియన్ డాలర్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ భారీ మొత్తంలో కొంత భాగాన్ని అరబ్ దేశాలు భరించాలని అమెరికా ఆశిస్తున్నట్లు ఆ కథనంలో తెలిపారు. ఎలాగైనా టెహ్రాన్‌ను చర్చల వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతోనే అమెరికా ఈ ప్రయత్నాలు చేస్తుందనేది ఆ కథనం యొక్క సారాంశం. అయితే, ఈ మొత్తం వ్యవహారంపై అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరాన్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్నామనే వార్తలను ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఇదంతా కేవలం ఫేక్ న్యూస్ సంస్థలు ఉద్దేశపూర్వకంగా అల్లిన కథనమని ఆయన స్పష్టం చేశారు.

## ఆర్టికల్ 370 అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం



మొదటి పేజి తరువాయి

దేశంలో ఒకే రాజ్యాంగం అమలయ్యేలా ఆర్టికల్ 370ని తొలగించాలని పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. దేశంలోని ఒక రాష్ట్రంలో ప్రత్యేక రాజ్యాంగం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతానికి అనుగుణంగా లేదని.. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒకే రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఊహించారని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగమనే ఆలోచనను ఆయన ఎప్పుడూ ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఆర్టికల్ 370ని సవాల్ చేసిన సమయంలో.. కేసు విచారణకు వచ్చినప్పుడు అది తమ ముందుకు వచ్చిందని.. విచారణ సమయంలో ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుందని తెలిపారు. మనం దేశాన్ని ఐక్యంగా ఉంచాలనుకుంటే మనకు ఒకే రాజ్యాంగం అవసరమని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన మాటలను తాను గుర్తు చేసుకున్నానన్నారు. రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుందని, యుద్ధ సమయాల్లో దేశం ఐక్యంగా ఉండకపోవచ్చని డాక్టర్ అంబేద్కర్‌ను విమర్శించారని గుర్తు చేశారు. రాజ్యాంగం అన్ని సవాళ్లకు అనుగుణంగా ఉంటుందని, దేశాన్ని ఐక్యంగా ఉంచుతుందని ఆయన ప్రతిస్పందించారని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ 'మన 75 సంవత్సరాల ప్రయాణంలో చుట్టూ ఉన్న పొరుగుదేశాల్లో పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తున్నాం. భారతదేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా దేశం ఐక్యంగానే ఉంది. ఇది రాజ్యాంగం వల్లనే సాధ్యమైంది' అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్రసింగ్ ఫడ్నవీస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత గూఢచార సంస్థ 'రా' కొత్త చీఫ్ గా పరాగ్ జైన్



ఢిల్లీ: భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) నూతన అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. జూలై 1 నుంచి పరాగ్ జైన్ రెండేళ్ల పాటు ఈ కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు. 1989 బ్యాచ్‌కు చెందిన పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్, గతంలో పంజాబ్ డీజీపీగా కూడా సేవలు అందించారు. 2021 జనవరి 1న ఆయన డీజీపీ హోదా పొందారు. ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ జూన్ 2న ఆమోదముద్ర వేసింది. గూఢచార వర్గాల్లో పరాగ్ జైన్‌కు 'సూపర్ స్లూత్' అనే పేరుంది. మానవ మేధస్సు (హ్యూమింట్), సాంకేతిక మేధస్సును (టెక్‌ఇంట్) సమర్థవంతంగా మిళితం చేసి క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో ఆయన దిట్ట అని అధికారులు చెబుతుంటారు. ఈ నైపుణ్యమే అత్యున్నత స్థాయి ఆపరేషన్లకు కీలకంగా నిలుస్తుందని వారు వివరిస్తున్నారు. ఇటీవల పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులు చేసేందుకు ఆయన బృందం అందించిన ఇంటెలిజెన్స్ సమాచారం భారత బలగాలకు ఎంతగానో ఉపయోగపడింది. వీటితో పాటు, జమ్మూ కాశ్మీర్‌లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం కూడా పరాగ్ జైన్‌ను ఈ పదవికి ఎంపిక చేయడంలో దోహదపడింది. గతంలో ఆయన కెనడా, శ్రీలంక వంటి దేశాల్లోనూ భారత ప్రతినిధిగా దౌత్యపరమైన సేవలు అందించారు.

## హైదరాబాద్‌లో వాహనదారులకు గుడ్ న్యూస్..
# పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని ఐటీ కారిడార్‌లో వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు ఉపశమనం కలిగిస్తూ మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. కొండాపూర్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మొత్తం 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా ఈ ఫ్లైఓవర్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. ముఖ్యంగా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రధాన వాణిజ్య ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. కొండాపూర్, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఇకపై ఎలాంటి ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా నేరుగా ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవచ్చు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు, స్థానిక నివాసితులు, విమానాశ్రయ ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..
# చివరి మృతదేహం గుర్తింపు



మొదటి పేజి తరువాయి

"విమాన ప్రమాదంలో మరణించిన వారిలో చివరి ప్రయాణికుడి మృతదేహాన్ని డీఎన్ఏ మ్యాచింగ్ ద్వారా గుర్తించాం. ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య 260. వీరిలో 19 మంది ప్రమాదం జరిగిన ప్రాంతంలోని స్థానిక నివాసితులు" అని తెలిపారు. గత కొన్ని రోజులుగా ప్రమాద స్థలంలో కొత్తగా ఎలాంటి అవశేషాలు లభ్యం కాలేదని ఆయన స్పష్టం చేశారు. చివరిగా గుర్తించిన మృతదేహం కచ్ ప్రాంతానికి చెందిన ప్రయాణికుడిదని, దానిని శనివారం రాత్రి బంధువులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

రికార్డు సమయంలో డీఎన్ఏ పరీక్షలు

ఈ దుర్ఘటనలో మొత్తం 318 శరీర భాగాలను వెలికితీసినట్టు ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షల నిమిత్తం 250 మంది బంధువులు తమ నమూనాలను అందించారని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి ధనంజయ్ ద్వివేది తెలిపారు. మొత్తం మీద 253 మందిని డీఎన్ఏ పరీక్షల ద్వారా, ఆరుగురిని ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా గుర్తించారు. అహ్మదాబాద్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), గాంధీనగర్‌లోని ఎఫ్ఎస్ఎల్, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) సంయుక్తంగా ఈ ప్రక్రియను చేపట్టాయి. సాధారణంగా ఇలాంటి డీఎన్ఏ మ్యాచింగ్ ప్రక్రియకు నెలల సమయం పడుతుంది. కానీ ఈ ప్రమాదం విషయంలో కేవలం రెండు వారాల్లోనే గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయడం గమనార్హం. "ఎముకల నమూనాలను మెత్తటి పొడిగా, దంతాల నమూనాలను చిన్న ముక్కలుగా చేసి పొడిగా మార్చడం ద్వారా డీఎన్ఏను వెలికితీసే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రత్యేక పరికరాలతో వేడి చేసి కణజాలం నుంచి డీఎన్ఏను వేరుచేస్తాం. అనంతరం అధునాతన సీక్వెన్సింగ్ ద్వారా పూర్తి డీఎన్ఏ ప్రొఫైల్‌ను రూపొందిస్తాం" అని ఎన్ఎఫ్ఎస్‌యూలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ డీఎన్ఏ ఫోరెన్సిక్స్ హెడ్ భార్గవ్ పటేల్ వివరించారు. తమ బృందంలోని 32 మంది శాస్త్రవేత్తలు, పీహెచ్‌డీ విద్యార్థులు 150కి పైగా డీఎన్ఏ నమూనాలను విశ్లేషించి, 125 మందికి పైగా మృతులను విజయవంతంగా గుర్తించారని ఆయన తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం



అమరావతి: బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాయి. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం (జూన్ 29) నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.

ఏపీలోనూ మొదలైన ప్రక్రియ

ఆంధ్రప్రదేశ్‌లోనూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ వివరాలను పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశంలో వెల్లడించారు. జూన్ 30న నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, అదే రోజు సాయంత్రంలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. జులై 1వ తేదీ నాటికి పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఆన్ లైన్ మోసాలు పెరిగాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అమరావతి: "గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండండి. క్షణికావేశంలో వాటిని క్లిక్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం సైబర్ నేరగాళ్ల పాలవుతుంది" అంటూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని, సాంకేతికతను మంచి కోసం ఎంతగా వాడుతున్నామో, చెడుకు కూడా అంతేస్థాయిలో వినియోగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట

సైబర్ నేరాలతో పాటు, భౌతిక నేరాలను కూడా సాంకేతిక పరిజ్ఞానంతోనే అరికట్టగలమని మంత్రి అనిత స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి వీధి, ప్రతి గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావడమే మా లక్ష్యం. టెక్నాలజీ వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుండటం అభినందనీయం" అని ఆమె అన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

ప్రార్థనా మందిరాలకు 'సురక్షా' కవచం

ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 28 'సురక్షా డివైస్ కిట్ల'ను మంత్రి పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యం. 'సురక్షా 360' కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, ప్రతి పౌరుడికి భద్రతాభావం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కోదండరాం, ప్రియాంక గాంధీలకు కూడా
# ఉద్యోగాలు వచ్చాయి: హరీశ్ రావు



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, కానీ కోదండరాం, ఆకునూరి మురళి, ప్రియాంక గాంధీలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేస్తోందని, హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌కు బదులుగా 'దగా క్యాలెండర్'ను అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువత తలపెట్టిన 'ఛలో సచివాలయం' కార్యక్రమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "ఎన్నికల ముందు ఎన్నో ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎంతో నమ్మింది. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దంటూ యువతే ధర్నాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేయడం దారుణం" అని ఆయన మండిపడ్డారు. తమ బీఆర్ఎస్ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు కల్పించామని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. "ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేంత వరకు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నిరంతరం వెంటపడి ఆ హామీని నెరవేర్చేలా ఒత్తిడి తెస్తాం" అని ఆయన తేల్చిచెప్పారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వ జాప్యాన్ని కూడా హరీశ్ రావు తప్పుబట్టారు. "ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తే ఎలాంటి కమిషన్లు రావనే ఉద్దేశంతోనే వాటిని నిలిపివేశారా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, వారి హక్కుల సాధనలో ముందుంటుందని భరోసా ఇచ్చారు.

# హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దివంగత నేత పీజేఆర్ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. హైదరాబాద్ నగరానికి కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడంలో పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. హైటెక్ సిటీ ఏర్పాటుకు పునాది వేసింది కూడా పీజేఆర్ అని అన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేయగా, చంద్రబాబు దానిని మరో స్థాయికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.

ప్రపంచ నగరాలతో పోటీ

హైదరాబాద్ నగరం న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధన కోసం తమ ప్రభుత్వం ఒక యజ్ఞంలా పనిచేస్తోందని, దీనికి ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా వెనుకాడేది లేదని ఆయన అన్నారు. ఈ లక్ష్య సాధనలో అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.

భవిష్యత్ ప్రణాళికలు.. కాలుష్య నియంత్రణ

భవిష్యత్ హైదరాబాద్ కోసం తమ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. ఢిల్లీలో కాలుష్యం, చెన్నైలో వరదలు, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల నుంచి పాఠాలు నేర్చుకొని హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ బస్సుల స్థానంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో వరద ముంపునకు నాలాలు, చెరువుల కబ్జాలే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి విమర్శించారు. బతుకమ్మకుంటను కొందరు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తే తమ ప్రభుత్వం దానిని విడిపించిందని గుర్తు చేశారు. కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే 'హైడ్రా' ద్వారా కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.

భారత్ ఫ్యూచర్ సిటీ.. నియోజకవర్గాల పునర్విభజన

హైదరాబాద్‌పై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే 30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2029లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో శేరిలింగంపల్లి వంటి పెద్ద నియోజకవర్గాలు నాలుగుగా విడిపోయే అవకాశం ఉందని, దీనివల్ల అందరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం లభిస్తుందని సీఎం వివరించారు.

## చంద్రబాబు, పవన్ మద్దతుతో మోదీ ధీమాగా ఉన్నారు: షర్మిల



అమరావతి: రాష్ట్రంలోని అధికార, విపక్ష పార్టీల ఎంపీలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును కుదిస్తున్నా టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీకి చెందిన ఎంపీల్లో ఒక్కరూ కూడా కేంద్రాన్ని ప్రశ్నించే ధైర్యం చేయడం లేదని ఆమె మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుంచి 41 మీటర్లకు తగ్గించి, ప్రాజెక్టును నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని షర్మిల ఆరోపించారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో మాట్లాడే "ఒక్క మగాడు కూడా లేరా?" అంటూ నిలదీశారు. బనకచర్ల స్లూయిస్ విషయంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలే తమ పార్టీ విధానమని, నీటి హక్కుల సాధన కోసం అన్ని పార్టీలతో కలిసి పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ భవిష్యత్తుపై మాట్లాడుతూ, "కాంగ్రెస్ ఒక మహాసముద్రం లాంటిది. పిల్ల కాలువలన్నీ చివరికి సముద్రంలో కలవాల్సిందే. ఈ విషయం వైసీపీకి కూడా వర్తిస్తుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇస్తున్న మద్దతుతోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్రంలో ధీమాగా ఉన్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కాకపోతే, రాహుల్ గాంధీ ప్రధాని కాకపోతే విభజన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సహా ఇతర హామీల సాధన కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆమె పునరుద్ఘాటించారు.

# తెలంగాణకు అమిత్ షా..

మొదటి పేజి తరువాయి



తన అధికారిక పర్యటనలో భాగంగా, షా మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయంలో దిగి, అక్కడి నుండి నేరుగా నిజామాబాద్‌కు వెళ్తారు. ఉదయం 11:25లకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్‌నగర్‌లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంటేశ్వర్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2: 45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. ఈ పర్యటనలో ముఖ్యమైన అంశాలలో ఒకటి నిజామాబాద్‌లో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం. పసుపు బోర్డు ఏర్పాటు ఈ ప్రాంతంలోని పసుపు రైతుల దీర్ఘకాల డిమాండ్, ఈ ప్రారంభోత్సవం తెలంగాణలో వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా పసుపు సాగు, ఎగుమతికి ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది.

## ఏపీలో మహిళలకు ఫ్రీ బస్సు పథకంపై
# చంద్రబాబు కీలక ఆదేశాలు..!




మొదటి పేజి తరువాయి

ఖర్చు ఎలా తగ్గించుకోవాలి, ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. సమర్థత పెంచుకోవాలని కోరారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలన్నారు. బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్ ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించాలన్నారు. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని తెలిపారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే మహిళలు 2.62 కోట్లు ఉన్నారని, వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉందన్నారు. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చన్నారు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుందని తెలిపారు. అయితే ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్న ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో మెరుగ్గా ఉండాలని సీఎం ఆదేశించారు.

## పీవీకి నివాళి అర్పించిన
# చంద్రబాబు, లోకేశ్



అమరావతి: భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మార్చిన మహనీయుడు పీవీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. పీవీ నరసింహారావు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొంటూ ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. "భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను" అదే విధంగా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పీవీకి నివాళులర్పించారు. తొలి తెలుగు ప్రధానిగా, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పీవీ కీర్తి గడించారని లోకేశ్ గుర్తుచేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పీవీ దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆదినారాయణ కాలనీ లో మండల యస్.సి.సెల్ అధ్యక్షులు దారివేముల కిరణ్ ఆధ్వర్యంలో మండల యస్. సి.సెల్ సమావేశం



**(నేటి శుభోదయ):** ఆదినారాయణ కాలనీ లో మండల యస్.సి.సెల్ అధ్యక్షులు దారివేముల కిరణ్ ఆధ్వర్యంలో మండల యస్. సి.సెల్ సమావేశం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా పల్నాడు జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్ మాట్లాడుతూ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి మొదటినుండి దళితులు ఆయువుపట్టు లాంటి వారాని రానున్న రోజులలో కూడా పార్టీకోసం కష్టపడి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు పనిచేయాలని కోరారు.ఈ నెలలో ప్రారంభమయ్యే "చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ" కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త విజయవంతం చెయ్యాలని కోరారు.ఈకార్యక్రమంలో యస్.సి సెల్ మండల ఉపాధ్యక్షుడు కందుకూరి.సాగర్,కడియం. వెంకటరావు,కడియం. పాపయ్య, పేతురు, నాగమోషే ,ఎరువ.కాశయ్య, శాంసన్,కడియం.యాకోబు, కడియం. సురేష్, బూస్సా .వెంకటేశ్వర్లు,దొడ్డ. చిట్టి బాబు, పాలెపోగు జోసెఫ్,తగరం.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దారపనేని



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, ధర్మపత్ని సుధారాణి, కుమారులు శ్రీరామ్ చౌదరి, నందకిషోర్ చౌదరి శనివారం కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చావ కాంతమ్మ, మేడసాని వెంకటస్వామి, నాగలక్ష్మి మరియు బంధుమిత్రులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దారపనేని సుబ్బారావు ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ తో దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## మాజీ ఏఎంసీ చైర్మన్ ఘనశ్యాం ను పరామర్శించిన దారపనేని



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): ప్రకాశం జిల్లా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అనుచరులు, చిన్ననాటి స్నేహితులు అయినటువంటి అయినా బత్తిని ఘనశ్యాం ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం పరామర్శించారు. ఇటీవల హృదయానికి సంబంధించిన వ్యాధితో కొంత అస్వస్థతకు గురైన ఘనశ్యాం చెన్నైలోని అపోలో హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన ఘన శ్యాం ను నివాసంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ఆరోగ్యం పై అశ్రద్ద విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. వరద నాగేశ్వరరావు స్వామి, తదితర మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## నిర్ధవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

### ఆర్టీసీ డిపో సీఐకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,ప్రయాణికులు నిర్దవెల్లి,శ్యామ్ రావు తండా నుండి కాలినడకన లేమామిడి వచ్చి బస్సులకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది.అలాగే షాద్ నగర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రతిరోజు ఉదయం సాయంత్రం కాలినడకన వెళుతున్నామని విద్యార్థులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే వర్షాకాలం కావడంతో ఈ కష్టాలు మరింత ఎక్కువయ్యే పరిస్థితి నెలకొంది.శనివారం నిర్దవెల్లి గ్రామ నాయకులు షాద్ నగర్ డిపో మేనేజర్ ఉష, కలిసి తమ సమస్యను విన్నవించి అనంతరం సీఐ సుధాకర్ కు కలిసి వినతిపత్రం అందజేశారు.నిర్దవెల్లి నుండి ఉదయం వేళలో 8-00 ని:లకు సాయంత్రం వేళ లో షాద్ నగర్ నుంచి 4-00గంటలకు బస్సు సౌకర్యం కలిపించాలని డిపో సీఐను కోరడం జరిగింది. త్వరగా సమస్యను పరిష్కరించాలని లేని యెడల విద్యార్థులందరు షాద్ నగర్ బస్ డిపో ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు అవ్వారి ఉమాపతి, నాగరాజు, ఎండి.అమేర్ , శ్రీశైలం, భాజాపాషా, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రికీ ఘనంగా నివాళులర్పించిన

### రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని, జూన్ -28( నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర తొలి తెలుగు ప్రధాని, బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల ఆధ్యుడు, తెలంగాణ ప్రజల ముద్దుబిడ్డ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆయిలి ప్రసాద్, కాచే శశిభూషణ్, ఒద్దుల శ్రీనివాస్, మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, మంథని పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
అభివృద్ధి పనులలో భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం
పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన
మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని రింగ్ రోడ్డు కు శంకుస్థాపన...

మంథని, జూన్-28 (నేటి శుభోదయ): మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ



నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రికి భూమి పూజ...

శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అండగా ఉంటామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి, రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకలు పెరుగుతాయని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హంగులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు మంథని పట్టణంలో జ్యూడిషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు



అవసరమైన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివ కిరణ్ గార్డెన్స్ లో 4 మండలాల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఐటి మంత్రి శ్రీధర్ బాబు

- మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలి
- ఎరువులు, విత్తనాల సరఫరా పట్ల రైతులు ఆందోళన చెందవద్దు
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ ఇన్ ఫ్రా ఏర్పాటు
- మంథని ఆసుపత్రిలో రోగులను ఇతర ఆసుపత్రికి రిఫర్ చేయడం మానివేయాలి
- పైలెట్ ప్రాజెక్టు క్రింద ఒక రేషన్ షాపు వద్ద సూపర్ మార్కెట్ ఏర్పాటుకు ప్రణాళిక
- ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




మంథని, జూన్-28 (నేటిశుభోదయ): మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి శివ కిరణ్ గార్డెన్స్ లో 4 మండలాల అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ, పౌరసరఫరాల శాఖ, సింగరేణి , జాతీయ రహదారుల భూ సేకరణ, వైద్య శాఖ, మిషన్ భగీరథ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యా శాఖ, నీటిపారుదల శాఖ పని తీరు సంబంధిత అధికారులు వివరించారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ....**

మంథని ప్రాంతంలో రైతులకు ఎరువులు విత్తనాల స్టాక్ కొరత ఉందని దుష్ప్రచారం జరుగుతుందని, మన దగ్గర అవసరానికి మించి స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉందని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను, పీక్ డిమాండ్ దృష్టిలో ఉంచుకొని మంథని ప్రాంతంలో అవసరమైన సబ్ స్టేషన్, అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గంగదేవిపల్లి లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వారం రోజులలో శంకుస్థాపన చేయాలని, మచ్చుపేట లో 132 కేవి సబ్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.మంథని పట్టణంలో విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు (ఫ్లక్చువేషన్) జరుగుతుందని, దీనిని వెంటనే ఎస్ఈ ప్రత్యేకంగా సమీక్షించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి సబ్ స్టేషన్ వారిగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా పరిష్కరించాలని, రాబోయే 3 నెలల పాటు విద్యుత్ సరఫరా చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు.సన్న బియ్యం సరఫరాకు సంబంధించి ప్రజలలో స్పందన తెలుసుకోవాలని అన్నారు. మంథని పరిధిలో నూతనంగా 1417 రేషన్ కార్డులు జారీ చేశామని, 12 వేల 559 సభ్యులకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. ప్రజలు ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా రేషన్ కార్డు లేకుండా ఎవ్వరికీ ఇవ్వకూడదని... ధాన్యం కొనుగోలు అంశంలో ఎక్కడ కోతలకు ఆస్కారం ఉండదని వీలు లేదని అన్నారు. మంథని ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద రేషన్ షాపు వద్ద చిన్న సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. రేషన్ షాపు లకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని అన్నారు. మంథని ఆసుపత్రికి వచ్చే రోగులను అధికంగా గోదావరిఖని, పెద్దపల్లి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ పద్ధతి వెంటనే మార్చుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను తప్పనిసరిగా అటెండ్ కావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంథని ఆసుపత్రిలో ఐయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రి పని తీరు పై ప్రత్యేకంగా వచ్చే నెల సమావేశం ఉంటుందని , పని తీరు ఇంప్రూవ్ కావాలని అన్నారు. మంథని ప్రాంతంలో వైద్య శాఖ పరిధిలో సబ్ సెంటర్ల నిర్మాణ పనులు పూర్తిగాక పై సమీక్ష నిర్వహించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి డి.ఎం.హెచ్.ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని పరికరాలు, సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. మంథని పట్టణ ప్రజలకు తాగు నీటి సరఫరా స్థిరీకరణ చేసేందుకు మిషన్ భగీరథ తో పాటు పాత వ్యవస్థ పునరుద్ధరణకు ప్రతిపాదనలు వారం రోజులలో అందించాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం ఉన్న పాత స్కీం పునరుద్ధరణకు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. మంథని ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలని, రాబోయే నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా ఉపాధి హామీ పనుల క్రింద కాల్వల డీ సిల్టింగ్ జరగాలని అన్నారు. మంథని ప్రాంతంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి చేయాలని అన్నారు. అటవీ అనుమతుల మంజూరు ప్రక్రియ, ప్రాజెక్టు డిపిఆర్ రూపకల్పన సమాంతరంగా జరగాలని అన్నారు. పోడు భూముల పట్టాలు ఉన్న రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎక్కడా కొత్తగా అటవీ సరికొత్త ఆక్రమణలు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన బస్సు రూటు కనీసం 10 రోజులలో నడపాలని అన్నారు. మంథని డిపో బస్టాండ్ ఆధునీకరణ పనులు ప్రారంభించాలని, త్వరలోనే రవాణా శాఖ మంత్రి చే శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో సిమెంట్, స్టీల్, ఇటుక ధరలు పెరగకుండా చూడాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీల ద్వారా వ్యాపారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని అన్నారు.మంథని నియోజకవర్గం పరిధిలో ఏ.సి.డి.పి క్రింద పంచాయతీ రాజ్, ఆర్ %% క్రింద మంజూరు చేసిన పనులు పురోగతి వివరాలు వారం నాటికి తయారు చేసి అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.....సుందిళ్ల గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం అర్హులకు అందించేందుకు ఎంజాయ్ మెంట్ సర్వే చేశామని, గ్రామ సభ నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే పరిహారం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం గ్రామ సభలో క్లియర్ చేసిన 52 మంది రైతులకు వారం రోజులలో పరిహారం అందిస్తామని అన్నారు. జాతీయ రహదారి సంబంధించి పెండింగ్ భూ సేకరణ 80 శాతం అవార్డు పాస్ చేశామని, వీరికి త్వరలోనే పరిహార చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. అంతకుముందు రామగిరి, ముత్తారం, మంథని, మండలాలకు సంబంధించి 4 కోట్ల విలువ గల కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టించి పనిచేసిన పొగాకు రైతుకు అవమానాలతో సత్కారాలు

మద్యం తాగి పొగాకు అమ్మకం కు వచ్చారా
అంటూ రైతులపై హేళన మాటలు
అధికారి మాటలతో ఆందోళనలో అన్నదాతలు
పొగాకు కు గిట్టుబాటు ధర లేక
ఒకవైపు రైతులు గగ్గోలు
అధికారి హేళన మాటలతో
మనస్తాపం చెందుతున్న రైతులు
కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సింది పోయి
అవహేళనగా మాట్లాడడం దారుణం
జిల్లా పొగాకు బోర్డుకు ఫిర్యాదు చేసిన రైతులు



నేటి శుభోదయ (ఒంగోలు/కనిగిరి) (కొని పోగు దానియేల్): అప్పుల ఊబిలో, అర్థాకలితో సతమతమవుతున్న పొగాకు రైతులపై అధికారులు అవహేళనగా మాట్లాడడం, మద్యం తాగి పొగాకు అమ్మకాలకు వచ్చారా అంటూ వ్యాఖ్యానించడం పట్ల పామూరు మండల పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి ముబ్బడిగా పెరిగిన పొగాకు పంట వ్యయంతో వడ్డీలకు డబ్బులు తెచ్చి వడ్డీల కట్టలేక, పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర మనస్తాపానికి ఉన్న రైతులకు ఆసరాగా, అండగా నిలవాల్సిన కొందరు అధికారులు చులకన చేసి మాట్లాడడం విక్షలేనితనంగా మాట్లాడడం దారుణమైన చర్య అని రైతులు వాపోయారు. శుక్రవారం ఒక రైతు 30 బేళ్ల పొగాకు అమ్మకానికి తీసుకొని కనిగిరి పొగాకు బోర్డు కి వెళ్ళగా కేవలం 15 బేళ్ళు మాత్రమే బోర్డు కొనడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత రైతు 15 బేళ్ల పొగాకును రైతు తిరిగి వాపస్ తీసుకుని రావాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని మరియు పొగాకు తరుగు రావడం జరుగుతుందని అధికారికి వివరించగా రైతుకు అండగా నిలవాల్సిన అధికారి మద్యం తాగి పొగాకు అమ్మడానికి వచ్చారా అంటూ రైతుపై దుర్భాషలాడడం జరిగింది. ఈ సందర్భంగా పామూరు








మండల పొగాకు రైతులు జిల్లా పొగాకు బోర్డు కార్యాలయానికి రైతుల సంతకాలతో కూడిన ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఇప్పటికే నిండా మునిగి ఉన్న పొగాకు రైతులను ఆదుకోవడం మరిచి మరింత కృంగదీయడం ఆవేదనకు గురి చేస్తుందని అన్నారు. అన్నదాతలు అండగా నిలిచేవారు లేరని రైతులు తమ గోడును వినిపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పొగాకు రైతు గిట్టుబాటు ధర కల్పిస్తు, రైతులను కించపరిచిన అధికారులను శిక్షించాలని వారు కోరుతున్నారు

## మతసామరస్యానికి ప్రతీక మొహరం వేడుకలు




నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): మతసామరస్యానికి ప్రతీక మొహరం వేడుకలు (పీర్ల పండుగ) అని వేడుక నిర్వాహకులు అన్నారు. పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు (పూల అంగళ్లు) ఎదురుగా ఉన్న పీర్ల చావిడి నందు వేడుకలు శనివారం నాడు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా మొహరం నిర్వాహకులు, ముజావర్లు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఈ వేడుకలో పాల్గొని పీర్లకు మొక్కులు చెల్లించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు సూచించారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి) భవన్ లో ఘనంగా మాజీ ప్రధాని పి వి నరసింహారావు 104వ జయంతి వేడుకలు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి) భవన్ లో శనివారం మాజీ ప్రధాని, భారతరత్న బహు భాషాకోవిదుదు,భారతదేశ సంస్కరణల పితామహుడు స్వర్గీయ పి వి నరసింహారావు 104 వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పి వి నరసింహారావు ఒక న్యాయవాది,1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రి గా, భారతదేశానికి తొమ్మిదవ ప్రధాన మంత్రిగా 1991 నుండి 1996 వరకు పనిచేశారని, వారు బహుభాషావేత్త అని, ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాత్యులని అంతేగాక మన తెలంగాణకు చెందిన తెలుగు వారిగా ఖ్యాతి గడించారని, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మమైన సంస్కరణలకు బీజంవేసి,కుంటుబడ్డ వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకొన్న మేధావి అని, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడిపించిన అపర మేధావి అని మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, రజీ భాయ్, అల్లే సాయికిరణ్, నూకారపు వేంకటేశ్వరరావు, యూసఫ్, జాకీర్ హుస్సేన్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, లింగాల రవికుమార్, బోడా శ్రావణ్,బచ్చలకూరి నాగరాజు,మహమూద్, సంపటం నరసింహరావు, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, కె నారాయణ, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, కాళంగి కనకరాజు, రమణ, ఫరీద్ ఖాద్రి, రాకేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, హరినాథ్,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, చల్లా ప్రతిభారెడ్డి,బలుసు లక్ష్మి, సుగుణ నీలవేణి, ఆర్ కె తదితర నాయకులు పాల్గొన్నారు.

## తొలి ఏడాదిలోనే డాక్టర్ ఉగ్ర మార్కు అభివృద్ధి కనిగిరి నియోజకవర్గం లో స్పష్టంగా కనిపిస్తుంది

### సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం

### డివి మనోహర్ - పిడుగు శ్రీనివాసులు




నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు) : రాష్ట్రంలో సుపరిపాలన మొదలై తొలి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని పద్మావతి అతిథి గృహమునందు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు పట్టణ ప్రముఖులు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మార్క్ అభివృద్ధి ఆరు మండలాలలో స్పష్టంగా కనిపిస్తుందని పామూరు మాజీ సర్పంచ్ సురేష్ చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు అన్నారు. తొలి ఏడాదిలోనే ఎన్నో విలువైన ప్రాజెక్టులను చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ల అభినందనలు డాక్టర్ ఉగ్ర పొందడం అభినందనీయమని వారన్నారు. ఈ సమావేశంలో తడికమల్ల సుబ్బారావు, వాయినేని రాఘవ, షేక్ కాజా రహమతుల్లా, పత్తు మస్తాన్, వై అస్లీమ్, గుత్తి మహేష్, గాజులపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేడు కలెక్టరేట్ లో ఎస్సీ,ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**(నేటి శుభోదయ):** 28 పల్నాడు జిల్లా నరసరావుపేట : జిల్లా కలెక్టర్ శ్రీ పి.అరుణ్ బాబు, ఐ.ఏ.ఎస్., గారు ది.28-06- 2025, శనివారం,ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ శ్రీ పి.అరుణ్ బాబు, ఐ.ఏ.ఎస్., గారు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీ,ఎస్టీలు ప్రత్యేక పరిష్కార వేదికను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూలై 11లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన వారికి ఖమ్మం జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర నందు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చుని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 11 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగల వివిధ జిల్లాల నా గౌడ కుల పెద్దలు అందరికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము




(నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): రేపు అనగా 29 6 20 25న గుంటూరు నగరంలో గల,పామర్తి ఫంక్షన్ హాల్, నెహ్రూ నగర్ ,12 లైన్ నందు జరుగు గౌడ ఆత్మీయ సమావేశమునకు. 26 జిల్లాలలో గల గౌడ ముఖ్యులు అందరూ ఆదివారం ఉదయం 9గం"కల్లా సభా ప్రాంగణానికి చేరుకోవలసిందిగా అభ్యర్థన. సుదూర జిల్లాలనుండీ వచ్చే మన గౌడ సోదరులకు తిరుగు ప్రయాణం ఇబ్బంది లేకుండా ఉండుటకు గాను సభను ఉదయం 10 గంటలకు తప్పక ప్రారంభించాలని నిర్వాహక పెద్దలు కచ్చితమైన నిర్ణయంతో ఉన్నారు. కావున అన్ని జిల్లాల పెద్దలకు మరొకసారి విన్నపము సమయపాలన అనేది చాలా అవసరం గ్రహించగలరు. సభ మొదలు 10 గంటల నుండి ఉన్నవారికి సభ యొక్క ముఖ్య సారాంశం , మన ఎ జెండా ఏమిటి, మనం ఎలా రాష్ట్రంలో పటిష్టమైన గౌడసంఘాన్ని నేర్పరచుకోబోతున్నాము, గౌడ సంఘీల వెల్ఫేర్ ఎలా, రక్షణ ఎలా అనే తదితర అంశాలు అలాగే సభకు విచ్చేసిన పెద్దలు వారి అనుభవంతో ఇచ్చే సూచనలు, సలహాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది.తర్వాతికాలంలో బాధ్యులైన మీరు మీ జిల్లాలలో సులువుగా గౌడ సంఘ సమావేశం ఏర్పాటు చేయటానికి ఇదొక మంచి వేదిక అవుతుంది గ్రహించి అందరూ తప్పక విచ్చేసి మన ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాం.సమయపాలన పాటించవలసిందిగా ఒక్కసారి అందరిని ప్రార్థిస్తున్నాను

## ప్రీస్కూల్ బాలబాలికలు

### అంగన్వాడి కేంద్రాలలో చేరేలా చర్యలు చేపట్టాలి

### ఎం వి ఎస్ పార్వతి (సెక్టార్ సూపర్వైజర్)



నేటి శుభోదయం (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): పామూరు మండలంవగ్గం పల్లి ఎస్టి అంగన్వాడి కేంద్రం నందు వగ్గంపల్లి సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తల సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. వి. ఎస్ పార్వతి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లలందరినీ తల్లిదండ్రులతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని, అంగన్వాడీ కేంద్రమును ఆకర్షణీయంగా ఉండేలా తీర్చిదిద్దాలని, బోధనోపకరణములతో, ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తల విధులు, సమయానుకూలంగా చేయవలసిన పనులను వివరించడమైనది. గర్భవతులు, బాలింతలు , ఎం. టి. ఎఫ్ పిల్లలకు ముఖ ఆధారిత గుర్తింపును(ఎఫ్ ఆర్ ఎస్) 100% తీసుకుని పోషకాహారమును పంపిణీ చేయవలెనని , స్టాక్ తీసుకున్న తర్వాత ఆన్లైన్లో రిసిప్ట్ నమోదు చేయాలని, ప్రీస్కూల్ పిల్లల హాజరును పోషణ ట్రాకర్, బాల సంజీవిని రెండు యాప్ లలో సబ్మిట్ చేయాలని అన్నారు. తదుపరి గ్రామంలో బడిబాట ర్యాలీని నిర్వహించి కాన్వెంట్ కు వద్దు అంగన్వాడి ముద్దు అని నినాదాలు చేశారు. అనంతరం నెలసరి నివేదికలను పరిశీలించి, పూర్తి చేయించి తీసుకోవడం జరిగినది. కార్యక్రమంలో సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు 22 మంది పాల్గొన్నారు.



## స్వేచ్ఛ కు నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



హైదరాబాద్,**(నేటి శుభోదయ):** సీనియర్ జర్నలిస్టు,టీవీ యాంకర్, కవయిత్రి స్వేచ్ఛ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. శనివారం ఆయన పార్శిగుట్టలో స్వేచ్ఛ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మామిడి సోమయ్య తో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, గుడిగ రఘు,రాజశేఖర్, కార్యదర్శి సలీమా తదితరులు స్వేచ్ఛ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, మీడియారంగంలో చురుకైన జర్నలిస్టుగా, రచయితగా ఎంతో ధైర్యంతో ముందుకు సాగుతున్న స్వేచ్ఛ మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని,ఆమె ఆత్మహత్య చేసుకుందంటే నమ్మలేక పోతున్నామని అన్నారు. స్వేచ్ఛ మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మరణంతో రాష్ట్రం ఒక మంచి మహిళా జర్నలిస్టును కోల్పోయిందని అన్నారు. స్వేచ్ఛ మరణం సమాజానికి తీరని లోటని ఆయన పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. అదేవిధంగా స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



మంథని/హైదరాబాద్, జూన్ -28( నేటి శుభోదయ): స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆయన కుమార్తె సురబి వాణి దేవితో కలసి తెలంగాణ భవనంలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మంథని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎగోలపు శంకర్ గౌడ్, మాచిడి రాజు గౌడ్, పుప్పల తిరుపతి, రొద్ద శ్రీనివాస్,పొట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లలో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు....

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



చేవెళ్ల,**(నేటి శుభోదయ):** తెలంగాణలో వచ్చే మూడేళ్లలో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దేశంలో 12 లక్షల ఎకరాల్లో ఈ పంట ఉంటే... ఏపీలో 6 లక్షల ఎకరాలు, తెలంగాణలో 3 లక్షల ఎకరాల్లో సాగైందని చెప్పారు. మూడేళ్లలో ఏపీని మించి పోవాలని.. ఈ మేరకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొన్నారు. శనివారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో భాగంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లిలో రైతు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి పొలంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆయిల్ పామ్ సాగు కోసం 12.20 ఎకరాలకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇస్తున్నామని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మాత్రం ఎన్ని ఎకరాలు సాగుచేసినా ఇస్తామని హామీ ఇచ్చారు. రైతుకు మొక్కల దగ్గరి నుంచి మార్కెటింగ్ దాకా ప్రభుత్వం సహకరిస్తుందని, ఈ మేరకు ప్రతి జిల్లాకు ఆయిల్ ప్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సిద్దిపేటలో రిఫైనరీ, ప్యాకింగ్ సహా అతి పెద్ద ప్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని.. ఈ ప్యాక్టరీలన్నీ ప్రీ పొల్యూషన్ తో ఉంటాయని స్పష్టం చేశారు. పశ్చిమ రంగారెడ్డి ప్రాంతంలో కూరగయాలు ఎక్కువగా పండిస్తున్నందున, హైదరాబాద్కు దగ్గరగా మార్కెట్ చేస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాష, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గోనె ప్రతాప్ రెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.




## నూతనంగా బాధ్యతలు చేపట్టిన యాచారం మండల ఎంపీడీవో రాధా రాణి

### మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ యాచారం మండల అధ్యక్షులు మస్కు నరసింహ



ఇబ్రహీంపట్నం జూన్ 28 ( నేటి శుభోదయ): యాచారం మండల కేంద్రంలో మండల ఆఫీసులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో గారిని కలిసిన సందర్భంగా మాస్కు నరసింహ మాట్లాడుతూ యాచారం మండలంలో ఉన్నటువంటి పేద ప్రజలకు మంచి చేయాలని ఎంపీడీవో రాధా రాణి కి విన్నవించుకున్నారు అర్హులైన పేదలందరికీ ఆరు గ్యారెంటీలను వర్తింపజేసే విధంగా ఎంపీడీవో గారు చొరవ తీసుకొని ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలను కింది స్థాయి ప్రజలకు కూడా అందిస్తారని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్క నరసింహ మండల పార్టీ అధ్యక్షుడు గులాం అక్బర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వరికుప్పల తిరుమలేష్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పాండురంగారెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ ఈశ్వర్ మాజీ ఎంపిటిసి బోడ కృష్ణ అంటేకార్ రవి మాల్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వెంకటేష్ తక్కలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కంబాలపల్లి సాయిలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలి



### భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మంథని/ భూపాల్ పల్లి, జూన్- 28 (నేటి శుభోదయ): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ రోడ్డుపై నడవాలంటే ఎక్కడ లేని భయం.

### కాలనీ వాసుల ఇక్కట్లు

# చినుకు పడితే చిత్తడే

ఏన్కూర్,**(నేటి శుభోదయ):** కురిసింది ఒక మోస్తారు వాన... రోడ్డంతా నీటిమయం. దీంతో ఈ రోడ్డంతా రొచ్చరొచ్చగా తయారయింది. ఒకపక్క మురుగు కాలువ నీరు ప్రవహించక విధులన్నీ కంపు, మరోవైపు ఈ రోడ్డుపై అడుగు తీసి అడుగు వేయాలంటే చిన్నపాటి చెరువుల కనిపిస్తుంది. ఈ రోడ్డుపై నడిచే



కాలనీవాసులు ఎక్కడ జారిపడతామో వాపోతున్నారు. ఇదంతా ఎక్కడో కాదు ఏన్కూరు మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన దేవుడు పందిరి బజారు రోడ్డు పరిస్థితి. వర్షాకాల సమయంలో ఈ రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో వృద్ధులు, పిల్లలు నాన అవస్థలు పడుతున్నారు. వృద్ధులైతే నాన్న తంటాలు పడుతూ ఈ







రోడ్డుపై అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఈ రోడ్డు పక్కనే మురుగు కాలువ నీరు నిలవ ఉండటంతో దోమలు వ్యాప్తి జ్వరాలు వచ్చే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో అయితే ఈ రోడ్డుపై నడవాలంటే నరకయాతన అనుభవించాల్సిందేనని కాలనీవాసులు వాపోతున్నారు. వాన పడితే రాకపోకల





కష్టంగా మారిపోతుంది మురుక్కాలవకు నీళ్లు పోకుండా కొందరు అడ్డుగా మట్టి వేయడంతో కాలవలో నీరు ఎటు వెళ్లక. మురికి కాలవలోని నీళ్లు దుర్గంధ వాసన వస్తుందని కాలనీ వాసులు తెలిపారు. వర్షపనీరుతో ఈ రోడ్డు చిన్న చెరువుల కనిపిస్తుంది. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్ అంతా నీటిమయంగా మారడంతో నడవటానికి కూడా వీలు లేకుండా పోయిందని, దీంతోపాటు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కట్టుకుంటున్న వాళ్లంతా రోడ్డుపైనే ఇసుక, కంకర, సిమెంటు బిల్లులు వేయటంతో రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ఎటు వెళ్లక నాన అవస్థలు పడుతున్నామని తెలిపారు.

**ఈ రోడ్డుపై నీరు చిన్నపాటి చెరువులా కనిపిస్తుంది.**

**బానోత్ బాబూ లాల్. (కాలనీవాసులు)**

ఈ రోడ్డుపై రాత్రి వేళలో వృద్ధులు, పిల్లలు ఎంతోమంది నీటిలో జారీ పడిపోయినట్టు తెలిపారు. మురుక్కాలవ నీరు నిలువ ఉండటంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది జ్వరాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రోడ్డు కావాలని అర్జీ పెట్టుకున్న మూడు గ్రామాల గ్రామస్తులు

### ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంకాల శేఖర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ 28 ( నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఎలిమినేడు నుండి తుర్క గూడ. ఎలిమినేడు నుండి సాహెబ్ గూడ వరకి రోడ్డు కావాలని అడగడం జరిగింది దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంబడే ఎస్టిమేట్ చేసి ప్రపోజల్ పంపండి అని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీనికి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి. పట్నం శివశంకర్. కొట్టాముల శ్రీశైలం. గట్టు జంగయ్య . పొగాకుస్వామి. తదితరులు పాల్గొన్నారు

## తూలేకుర్దును విజిట్ చేసిన యాచారం ఎంపీడీవో రాధా రాణి

### నర్సరీ ప్లాంటేషన్ ఫిట్టింగ్ ఇంద్రమ్మ ఇండ్లు లబ్ధిదారులను కలిశారు




**(నేటి శుభోదయ):** యాచారం మండల పరిధిలోని తులెకుర్ద్ గ్రామం నర్సరీ మరియు ప్లాంటేషన్ ఫిట్టింగ్ మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విసిట్ చేసి అదేవిధంగా ఇల్లు మంజూరు అయి కట్టుకోని వారి ఇంటికి వెళ్లి వారిని మోటివేషన్ చేసి నిర్మాణం రెండు రోజుల్లో మొదలు పెట్టాలని సూచించడం జరిగింది యాచారం మండలం ఇంద్రమ్మ ఇండ్లకు సంబంధించిన పేద ప్రజలందరూ కూడా నిర్మాణ పనులు చేపట్టాలని నర్సరీలో ఉన్నటువంటి మొక్కల్ని యాచారం మండల రైతులు అవసరమైన మొక్కల్ని తీసుకెళ్లి పెంచాలని రైతులు లాభపేక్షగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీవో ఏపీవో యాచారం మండల సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా పాలన దరఖాస్తులు రసీదులు ఇచ్చిన నిరుపయోగం

### 6 గ్యారంటీలు ప్రజలకు అందడం లేదు

### దరఖాస్తును నేను ఎన్నిసార్లు పెట్టుకున్న ఆన్లైన్లో ఎక్కడం లేదు

### మండల అధికారులు తక్షణమే ఇట్టి సమస్యను పరిష్కరించగలరు

### దేవరకొండ నవీన కోరారు



ఇబ్రహీంపట్నం జూన్ 28 /నేటి శుభోదయ): యాచారం మండల కేంద్రంలో దేవరకొండ నవీన భర్త రమేష్ ఎస్సీ మాల బేగరి కులానికి చెందిన వారిమి. నేను నిరు పేద కుటుంబానికి చెందిన వారిని.నా వయసు 34 సంవత్సరాలు. గ్రామము హెచ్ ఏన్.ఓ. చీశీ 6-11/బి గాండ్లగూడ మండలం యాచారం జిల్లా రంగారెడ్డి నివాసినీ. నేను 29/12/2023 ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్నాను. నా దరఖాస్తు సంఖ్య 11/24 కానీ రసీదు ఇచ్చారు కానీ దరఖాస్తు ఫారం ను ఆన్లైన్ లో ఎక్కించలేదు.కనుక ఆన్లైన్ చేయించగలరు ప్రభుత్వ పథకాలు నేను పొందలేకపో తున్నాను. యాచారం ఎంపీడీఓ ఆఫీస్ మరియు గ్రామపంచాయతీ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయింది రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో గత సోమవారం రోజు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు ఇచ్చిము. అక్కడ ఉన్న అధికారుల నుంచి ఎంపీడీవో ఆఫీస్ కు సమాచారం ఇచ్చారు. మేము యాచారం ఎంపీడీవో ఆఫీసులో అడుగుతే ప్రస్తుతము ప్రజా పాలన సంబంధించి సైటు ఓపెన్ కావట్లేదు అని సమాధానం చెప్తూ ఉన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వాళ్లు అమలు చేసిన ఆరు గారంటకు సంబంధించి ఇలాంటి గ్యారెంటీ కూడా మాకు అందడం లేదు కాబట్టి మా పై దయఉంచి మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి పథకం లాంటి అటుగ్యారంటీలు ఇంకా చాలా ప్రజలు ఉన్నారు కనుక తక్షణమే ప్రజా పాలన వెబ్సైట్ను ఓపెన్ చేసి ప్రజలకి అందుబాటులో ఉంచగలరు అని డిమాండ్ చేస్తున్నాం





## రైతులకు కావాల్సినన్ని విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉన్నాయి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు

### తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, సత్తుపల్లి,(నేటి శుభోదయ): రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.





ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి

### నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు

### సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, సత్తుపల్లి,**(నేటి శుభోదయ):** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా



కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను



ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుధ్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు



అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు



పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు



తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

### 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి.

### అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వాపురం, జూన్ 28, (నేటి శుభోదయ),జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఉచిత ఇసుక, మట్టి అందజేస్తాం

### మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వెంటనే చేపట్టాలి

### సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,(నేటి శుభోదయ): గ్రౌండింగ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు, పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామాల్లో పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులతో సమస్యలు ఉన్నాయా, ఇసుక ఉచితంగా ఇస్తున్నారా, అధికారుల సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వంద శాతం చేయాలన్నారు. ముగ్గు వేయించి, రికార్డు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి మండలానికి 576 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 467 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభం అవగా, పెనుబల్లి మండలంలో 612 మంజూరయిన ఇండ్లలో 541 ఇండ్లు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మండలానికి ఎంత మేర ఇసుక, మట్టి అవసరమో, ముందుగానే డంప్ చేసుకోవాలని, ఎఇ ద్వారా సంబంధిత తహసీల్దార్ కూపన్లు జారీచేస్తారని, అట్టి కూపన్లతో లబ్ధిదారులు పొందవచ్చని అన్నారు. ప్రతి సోమవారం నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కొత్తూరు గ్రామంలోని రేకుల కాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని, ఇందిరమ్మ ఇండ్ల కాలనిగా రూపుదిద్దుకోవాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని గృహ ప్రవేశానికి పిలవాలని లబ్ధిదారులతో అన్నారు. కలెక్టర్ క్షేత్ర పరిశీలన సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్గౌడ్, ఎంపిడివో లు నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తహశీల్దార్లు సత్యనారాయణ, నారాయణ మూర్తి, హౌజింగ్ ఏఇ లు పవన్ కళ్యాణ్, కమల్, అధికారులు, తదితరులు ఉన్నారు.











## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి

### క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి



ఖమ్మం,**(నేటి శుభోదయ):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయినప్పటికీ వాటిని సరిచేసుకుంటూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శనివారం జరిగింది. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, భవిష్యత్తులోనూ అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి పొంగులేటి హయంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే తాజాగా తిరుమలాయపాలెం మండలానికి మంత్రి చొరవతో నూతన ఐటీఐ కళాశాల (ఏటీసీ సెంటర్) మంజూరైందని వెల్లడించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 72మంది లబ్ధిదారులకు రూ. 21.53లక్షలు, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 70మంది లబ్ధిదారులకు రూ. 24.46లక్షలు, కూసుమంచి మండలానికి చెందిన 79మంది లబ్ధిదారులకు రూ.25.02లక్షలు విలువైన చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టాక్స్ ప్రాక్టీస్నర్స్ మాజి అధ్యక్షుడు రంగి నగేష్ కు ఘనంగా సన్మానం

### మంథని వాస్తవ్యుడు రంగి నగేష్

### టిటిపి అధ్యక్షుడు హితేష్ జైన్




మంథని, జూన్-28 (నేటి శుభోదయ): తెలంగాణ టాక్స్ ప్రాక్టీసినర్స్ మాజి అధ్యక్షులు రంగి నగేష్ చేసిన సేవలు గుర్తుంచుకోదగినవని అధ్యక్షులు హితేష్ జైన్ కొనియాడారు. శనివారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ సంఘం 54వ వార్షిక సమావేశంలో హైదరాబాదులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టిటిపిఏ, ఏఐఎఫ్టిపి సంఘం తరపున నిబద్ధతతో పనిచేసిన నగేష్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. అందరితో కలుపుకోరుగా వ్యవహరించే నగేష్ సమస్యలపై కచ్చితమైన సలహాలు ఇచ్చే వారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హితేష్ జైన్, కార్యదర్శి వేముల చంద్రశేఖర్, కోశాధికారి ఆశిశ్ జోషి, ఉపాధ్యక్షులు కాబ్రా, సంయుక్త కార్యదర్శి రమణారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్ టీపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ పూర్వ అధ్యక్షులు నగేష్ రంగి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిటిపిఏ మరియు ఏఐఎఫ్ టీపీ సంఘంముల తరపున నగేష్ రంగి చేసిన సేవలు గుర్తించుకోదగినవని ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉల్లిబోయిన సైదులు గుర్తు చేశారు. ఈ సమావేశంలో 2025-26 సంవత్సరానికి టీటీపీఏ నుండి నెమ్మాని సోమేశ్వర్ కోశాధికారిగా, అజయ్ వాహ్లె సంయుక్త కార్యదర్శిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి

### పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుంటూరు రూరల్ మండలం, వెంగళాయపాలెం గ్రామానికి చెందిన వైయస్ఆర్ సీపీ కార్యకర్త సింగయ్య దినకర్మ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నేత మోదుగుల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, వైఎస్సార్ కాంగ్రెస్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ నేత కొలకలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలి

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**లింగవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గుడివాడలో నియోజకవర్గంలో గ్రామాల ప్రగతికి కృషి**



గుడివాడ రూరల్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామాల్లో సాగు,త్రాగునీటి వ్యవస్థలను మెరుగుపరిచినట్లు ఆయన తెలిపారు.గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ బోర్ ను ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పాడి రైతులకు ఎమ్మెల్యే రాము అందజేశారు. అనంతరంలో గ్రామంలో సాగునీటి వంటకాలువలను రైతులతో కలిసి ఎమ్మెల్యే రాము పరిశీలించారు. సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. ముఖ్యంగా పేద వర్గాల అభ్యున్నతికి గొప్ప సంకల్పంతో సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ.4లో ప్రవాసాంధ్రులు , దాతలు భాగస్వామ్యులు కావాలన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలోని గ్రామాల ప్రగతికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగు, సాగునీటి వ్యవస్థల మెరుగుకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గాదిరెడ్డి చిరంజీవి రెడ్డి, మందపాటి గోపాలస్వామి, కొత్తకోట వెంకట శివ నాగరాజు, పెనుగోలు శ్రీనివాసరావు, గాదిరెడ్డి చిన్నబాబు, మార్క్ రాజ్, కలపాల మాణిక్యాలరావు, కాటూరి ఏసు పాదం, రవి, రామ్మోహన్రావు, ఆర్. డబ్ల్యూ ఎస్ ఎ. ఇ. ఇంచార్జ్ ప్రభావతి, సెక్రటరీ అనుల, వెటర్నరీ అధికారి లోకేష్,సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.





## రైతుల పాలిటి పెన్నిధి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



విజయవాడ, జూన్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామ రైతులు ఇటీవల గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ ను కలిసి పెరికిడు వన్ డ్రైనేజీ లోంచి బుడమేరులోకి లీడ్ కోర్స్ కాలువ గత దశాబ్ద కాలంగా పూడిక తీయకపోవడం వలన గత సంవత్సరం వరదల సంభవించినప్పుడు రంగయ్య అప్పారావుపేట, రామన్నగూడెం, ఓగిరాల, ఆరుగొలను, కాకులపాడు లక్ష్మీపురం, కానుమెలు, గ్రామాలలోని పొలాలు ముప్పుకు గురై రైతులకు తీవ్ర నష్టం జరిగిందని కాలవ పూడిక తీయకపోతే ఏమాత్రం కొద్దిపాటి వర్షం వచ్చినా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారని రైతులు ఎమ్మెల్యే వెంకట్రావుకు వివరించగా తక్షణమే స్పందించిన ఆయన కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ కు కాలువ తక్షణమే పూడికి తీయించవలసిందిగా ఆదేశాలు జారీచే చేశారు. తక్షణమే స్పందించిన కొమ్మారెడ్డి రాజేష్ నేడు కాలువ పూడుకను తీయించారు ఈ కార్యక్రమంలో రాజేష్ తో పాటు, రంగయ్య అప్పారావు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధోనె రాము, గ్రామ రైతు మున్నంగి శేషగిరిరావు, కొత్తపల్లి రామకృష్ణ, పరుచూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రంగయ్య అప్పారావుపేట గ్రామానికి చెందిన పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ రంగయ్య అప్పారావుపేట వ్యవసాయానికి ప్రధాన కాలువ బిళ్ళబోధి లో కలుపు ఎక్కువగా ఉండటంతో నీటి సరఫరాకు ఇబ్బంది కలుగుతుందని గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ కు బిళ్ళబోధి కలుపు మందు కొట్టించాలని ఆదేశించగా ఆదేశాలు అందిన గంట వ్యవధిలో కొమ్మారెడ్డి రాజేష్ రంగయ్య అప్పారావుపేట గ్రామానికి స్వయంగా వచ్చి కాలువకు కలుపు ముందు కొట్టించారని యార్లగడ్డ వెంకట్రావు కాల్వ కింద రైతుల పాలిటి పెన్నిధి అని పరుచూరి రామకృష్ణ అన్నారు. కాల్వ కింద రైతులు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న కొమ్మారెడ్డి రాజేష్ క్రియాశీలక రాజకీయాలలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రామకృష్ణ ఆకాంక్షించారు..

## బండ లేమూర్ - గట్టుప్పల్ బస్సును నడిపించాలి

**విద్యార్థుల కోసం అదనపు ట్రిప్ బస్సు ను నడిపించాలి**

**మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ**



ఇబ్రహీంపట్నం జూన్ 28 (నేటి శుభోదయ): మంచాల మండల పరిధిలోని ఆగిన బండ లేమూర్ - గట్టుప్పల్ బస్సును నడిపించాలని అలాగే విద్యార్థుల కోసం అదనపు బస్సును నడిపించాలని మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం బండ లేమూర్ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల క్రితం కురిసిన వర్షాలకు బండ లేమూర్ పొర్లగడ్డ రోడ్డు కొట్టుకపోయి ఆర్టీసీ బస్సు అగిపోయినందున ఆ రోడ్డుపై మట్టి పోసి రిపేర్ చేయడం జరిగిందని చెప్పారు. వెంటనే అపివేసిన ఆర్టీసి బస్సు ను నడిపించాలని వారు డిమాండ్ చేశారు. బండ లేమూర్ నుండి ఆరుట్ల,మంచాల,ఇబ్రహీంపట్నం కు ప్రతిరోజూ పాటశాల,కళాశాలలకు విద్యార్థులు పోయివస్తున్నరని తెలిపారు. వారికి బస్సులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కావున బండలేమూర్ నుండి ఉదయం 8 గంటలకు ఒక ట్రిపు అలాగే సాయంత్రం ఇబ్రహీంపట్నం నుండి 4.00, 6.00 గంటలకు ఆర్టీసీ బస్సు ట్రిప్పులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, మాజీ వార్డ్ సభ్యులు ఆకారం కృష్ణ జాపాల సుదర్శన్ గ్రామస్తులు కొట్టం సత్యం జాపారిగూడెం సత్తయ్య లొంగారి జంగయ్య కెల్లోత్ కిషన్ వల్లపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళల ప్రగతి...సమాజ ఉన్నతికి సోపానం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించి...**

**ట్యాబ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము**

**మహిళా సాధికారకతకు నాడు ఎన్టీఆర్...**

**నేడు చంద్రబాబు కృషి**

**గుడివాడలో ఉత్తమ డ్వాక్రా సంఘానికి...**

**రూ.5 ఐదు లక్షల వ్యక్తిగత ప్రోత్సాహక నగదు అందిస్తా**



గుడివాడ జూన్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మహిళల ఉన్నతిలోని సమాజ ప్రగతి ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మానసికంగా బలవంతులైన మహిళలు, శారీరక దృఢత్వంతో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలోని మెప్మా ఆర్పిలతో శనివారం ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని 89మంది ఆర్పిలకు రూ.33 వేల విలువచేసే ట్యాబ్లు పంపిణీ చేశారు. ముందుగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... దేశంలో మహిళలకు సమాన హక్కు కల్పించిన మొదటి వ్యక్తి స్వర్గయ ఎన్టీఆర్ అన్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మహిళల ఆర్థిక ప్రగతికి సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బాల ,బాలికలను సమానంగా చూడాలన్నారు. ప్రాథమిక దశ నుండే బాలికలను దృఢమైన వ్యక్తులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని సూచించారు. నా ఇద్దరు ఆడపిల్లలను ఇదేవిధంగా పెంచానని, ఆయన తెలిపారు. నేడు వారిద్దరు తమ రంగాల్లో విజయవంతంగా ముందుకు దూసుకుపోతున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.నేటికీ అనేక చోట్ల బాలికలపై వివక్షత చూపడం బాధాకరమన్నారు. నేడు మహిళా శక్తి గొప్పతనాన్ని ప్రపంచం గుర్తించిందని, వారు విజయం సాధించలేని రంగం అంటూ లేదని ఆయన పేర్కొన్నారు. మహిళలు ప్రగతి సాధిస్తేనే సమాజం ముందుకు వెళుతుందన్న విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గుడివాడ నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల ఉన్నతికి తాను అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఉత్తమ సంఘానికి నా వ్యక్తిగతంగా రూ.5 లక్షల ప్రోత్సాహక నగదు అందిస్తానని ఎమ్మెల్యే రాము ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్ రావు, పలువురు మున్సిపల్ అధికారులు, మెప్మా ఉద్యోగులు,ఆర్. పి. లు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు

**పాఠశాలలకు రెగ్యులర్ గా ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాలి**

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు పటేల్,జూన్-28( నేటిశుభోదయ): ప్రస్తుత విద్యా సంవత్సరంలో 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం




సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....విద్యా సంవత్సరం ప్రారంభం లోనే లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ సర్కులర్ ప్రకారం పాఠశాలలో 10 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చేశామని, ఎక్కడైనా ఇంకా అవసరం ఉంటే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావున మధ్యాహ్న భోజనం నాణ్యత లో పరిశుభ్రంగా ఉండేలా, వండే వంటలు క్వాలిటీ గా ఉండాలని, పాఠశాలలో పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు చదువుతున్నారు కానీ అది అర్థం చేసుకోలేక పోతున్నారని,దీనిని అధిగమించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరువ చూపి పని చేయాలని అన్నారు. ప్రతి 2 నెలలకు కాంప్లెక్స్ పరిధిలో రివ్యూ సమావేశాలు నిర్వహించాలని, వీటిని పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపు పై సమావేశాలు పెట్టుకోవాలని అన్నారు. 90 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా మనం పని చేయాలని, దీనికి అనుగుణంగా అవసరమైన ప్రణాళికలను పాఠశాల పరిధిలో సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పీఎం షేక్, ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్28(నేటి శుభోదయ): నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న బాలికలు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ కు పలుమార్లు కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ విజ్ఞప్తి చేసిన మేరకు కళాశాల ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ కలెక్టర్ కు,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేరగోరు ఎస్సీ బాలికలకు నిజామాబాద్ పట్టణంలోనీ నామ్ దేవ్ వాడ ప్రాంతంలో ఎస్సీ వసతి గృహంలో వసతి కల్పించినట్లు తెలియజేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మొదటి సంవత్సరం విద్యార్థులు కళాశాలలో హాస్టల్ వసతితో పాటు అడ్మిషన్ పొందవచ్చని, అడ్మిషన్ పొందగోరు విద్యార్థినులు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## హైవే రోడ్డులో యాక్సిడెంట్

**ప్రమాదం జరిగిన వ్యాన్‌లో కనిపించిన**

**8కోట్ల బంగారు నగలు చూసి పోలీసులు కె షాక్..!..**




విజయవాడ, జూన్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విజయవాడ నుంచి నెల్లూరు వైపుగా వెళ్తున్న ఓ బొలెరో ట్రాన్స్‌పోర్ట్ వాహనం.. ఒంగోలు సమీపంలో హైవేపైకి రాగానే ఎదురుగా వెళుతున్న ఓ లారీనీ ఓవర్ టేక్ చేయబోయి మరో వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో ట్రాన్స్‌పోర్ట్ వాహనం ముందుభాగం మొత్తం ధ్వంసం అయింది. బొలెరో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అయితే ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అసలు ఇంతకు ఆ బొలెరో వాహనంలో ఏం తరలిస్తున్నారని ఓపెన్ చేసి చూశారు.. అంతే ఒక్కసారిగా పోలీసుల కళ్ళు బైర్లు కమ్మాయి.. వాహనంలో బాక్సుల నిండా, విలువైన బంగారు నగలు మిళ మిళ మెరుస్తూ కనిపించాయి. దీంతో బిత్తరపోయిన పోలీసులు ప్రకాశంజిల్లా ఎస్పి దామోదర్‌కు సమాచారం అందించారు. దీంతో వాహన వివరాలను తెలుసుకోవాలని ఎస్పి పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఎస్పి దామోదర్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన అధికారులు.. ఆ బొలెరో వాహనం ఇతర ప్రాంతాల్లోని వివిధ బంగారు నగల దుకాణాల్లో నుంచి ఆర్డర్స్ తీసుకొని ఆయా షాపులకు బంగారు నగలను సరఫరా చేసే సీక్వెల్ గ్లోబల్ ప్రెసీయస్ లాజిస్టిక్ కంపెనీకి చెందినది గుర్తించారు. దీంతో వాహన పత్రాలతో పాటు బంగారు నగలకు సంబంధించిన జీఎస్టీ, ఇతర పన్నులను పత్రాలను పరిశీలన కోసం పంపించారు. ఒంగోలు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన వాహనంలో రూ.10 కోట్ల విలువైన బంగారం బయటపడిందని తెలియగానే ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ బంగారం ఎవరిది, ఎలా తరలిస్తున్నారన్న దానిపై ఆశక్తి నెలకొంది. అయితే ఈ బంగారం అంతా లీగల్‌గానే తరలిస్తున్నారని తెలుసుకున్న పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. అయినా బంగారం విలువ కోట్లలో ఉన్నందున జీఎస్టీ పత్రాలు, ఇతర అనుమతి పత్రాలు సరిగా ఉన్నాయ లేదా అని చెక్ చేశారు. అన్నీ సక్రమంగా ఉన్నాయని తేలితే బంగారు నగలను సంబంధిత వ్యక్తులకు అందిస్తామని ప్రకాశంజిల్లా ఎస్పి దామోదర్ తెలిపారు.

## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

**ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు జూన్ 28, (నేటి శుభోదయ): శనివారం స్థానిక ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాల నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో చైతన్య సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే దుష్ఫలితాలు మరియు అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి మరియు అక్రమ రవాణా విద్యార్థి, విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా గాని, తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉంది అని తెలిపినారు. అందుకే మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని అందులో ఏమి వస్తువులు ఉన్నాయి అని తెలుసుకొని ఇవ్వడం వల్ల బారిన పడకుండా చూసుకునే బాధ్యత మీదే అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లెందు బార్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు కొండ నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్.ఎం ఓ ఉమా శంకర్, బోధన, బోధనేతర , కోర్టు,పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ మండల సమితి

**9వ భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయండి**

**సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ**



యాడికి మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని యాడికి మండల సిపిఐ కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ఉదయము 9:30 భారీ ర్యాలీ లో సిపిఐ నాయకులు సిపిఐ కార్యకర్తలు చేనేత కార్మికులు, వ్యవసాయ కూలీలు. కార్మికులు. సిపిఐ అభిమానులు.రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా జుటూర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి లోని గాంధీ విగ్రహం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి వెంగమ నాయుడు కాలనీలో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు బహిరంగ సభకు ముఖ్య అతిథులు గా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, తాడిపత్రి ఇంచార్జ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి. జిల్లా ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఇమామ్, సిపిఐ సీనియర్ నాయకులు ,వేములపాడు మాజీ సర్పంచ్ వీకే ప్రదీప్ రెడ్డి. సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ హాజరవుతారని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ తెలిపారు...

# మంచానికి పరిమితమైన గుబ్బల సతీష్

## జర్నలిస్టు కిరణ్ కుమార్ గండికోట ఆర్థిక సాయం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 28, (నేటి శుభోదయ): మంచానికి పరిమితమైన సతీష్ కు ఆర్థిక సహాయాన్ని అందజేసిన కిరణ్ గండికోట .పూర్తి వివరాల్లోకి వెళితే ప్రమాదవశాత్తు గోడ కూలి నడుము మీద పడడంతో గుబ్బల సతీష్ వెన్నుపూస దెబ్బతిని రెండు కాళ్లు చచ్చుబడి పోయాయి. కుటుంబ పోషణకు ఆటోడ్రైవర్ వృత్తిగా జీవనం సాగిస్తున్న సతీష్ గత 15 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై అవస్థలు పడుతున్న దీన పరిస్థితి.ఆర్థికంగా కుటుంబం నలిగిపోతుంది.వైద్యం, మెడిసిన్స్ కొరకు వేలాది రూపాయలు ఖర్చవుతుంది. సతీష్ దీన పరిస్థితి కుటుంబ ఇబ్బందులను ఆర్థిక ఇబ్బందులను గమనించిన గండికోట కిరణ్ గుబ్బల సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి, అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని నేనున్నానని ధైర్యం చెబుతూ.. సతీష్ కు ప్రతినెల వెయ్యి రూపాయలు మెడికల్ ఖర్చులకు అందజేస్తున్నారు.ఈనేపథ్యంలో సతీష్ రెండు కాళ్లు తొలగించకుంటే ప్రాణాలకే ప్రమాదమని, హైదరాబాద్ లోని ఓ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు చెప్పారు.సాయం చేయటానికి మంచి మనసుతో పాటు ఆర్థిక సాయం కూడా చేసే తత్వం ఉన్న కిరణ్ వారికి అండగా నిలిచి మెడికల్ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.అంతేకాకుండా ఆపరేషన్ తరువాత గుబ్బల సతీష్ వారి కుటుంబ బతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకుంటామని తెలిపారు.ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వు ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం దైవత్వం మరొకటి లేదు అనే కొటేషన్లు చదువుకొని వదిలిపెట్టే వారే ఉన్న నేటి సమాజంలో అందుకు భిన్నంగా కిరణ్ కుమార్ గండికోట ఆచరణ లో చేసి చూపుతున్నారు.గుబ్బల సతీష్ కుటుంబం వ్యాపారం చేసుకోవడానికి అవసరమయ్యే పెట్టుబడి పెడతానని హామీ ఇచ్చారు.. దీంతో పట్టణంలోని పలువురు జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట రీల్ హీరోల కంటే రియల్ హీరో అంటూ అభినందనలు తెలుపుతున్నారు.



# వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్రబిందువు కాబోతుంది

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్28(నేటి శుభోదయ): ఇందూర్ కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూర్ వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఇందూర్ నగరంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఇందూర్ పసుపు రైతుల దశబ్దాల చిరకాల కోరికను పట్టువదలని విక్రమార్కుడిల ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించడం జరిగిందన్నారు.ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తా అని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేసాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీ కి దక్కుతుంది అన్నారు.పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చిమ్ముతూనే ఉన్నాయని అన్నారు.పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేసాయని ప్రతిపక్షాల కళ్ళు చేదిరిపోయేల కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు,రాజకీయ చాణక్యులు పసుపుబోర్డ్ ఇందూర్ కి రావడంలో కీలక పాత్ర పోషించిన అమిత్ షా చేతుల మీదుగా ఈ నెల 29 ఆదివారం రోజు మన ఇందూర్ జిల్లా కేంద్రంలో బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయటం జరుగుతుందన్నారు.అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహా సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఇందూర్ జిల్లా ప్రజలందరు ముఖ్యంగా రైతు సంక్షేమన్ని కోరుకునే ప్రతి ఒక్కరు సభలో పెద్దఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ద్వారకాతిరుమలలో కోవిడ్ నిబంధనలను ఎత్తి వేయాలి

## మచిలీపట్నం అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్



మచిలీపట్నం, జూన్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలలో కోవిడ్ నిబంధనలను సడలించిన ద్వారకా తిరుమల లో నేటికీ కోవిడ్ నిబంధనలు పేరుతో భగవంతుడిని భక్తులకు దూరంగా ఉంచటం సమంజసం కాదని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకి శెట్టి బాలాజీ అన్నారు. తక్షణమే ద్వారకా తిరుమల లో కోవిడ్ నిబంధనలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం మచిలీపట్నంలో జరిగిన విలేకరులు సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ తిరుమల లో కానీ ఇతర ప్రముఖ దేవాలయాలలో లేని నిబంధనలను ద్వారకాతిరుమలలో కొనసాగించడం సమంజసం కాదు అని అన్నారు. దీనిపై తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించాలని బాలాజీ కోరారు. తిరుమలలో భక్తులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నందువలన చాలామంది తిరుపతి ప్రయాణాన్ని రద్దు చేసుకుని ద్వారకాతిరుమల వెళుతున్నారని బాలాజీ తెలియజేశారు. ద్వారకాతిరుమలలో కళ్యాణకట్ట ప్రసాద విక్రాయాల కేంద్రాలు కూడా దేవాలయానికి దూరంగా ఏర్పాటు చేయడం వలన వృద్ధులు మహిళలు వాహనాలు లేని భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బాలాజీ అన్నారు. బ్యాటరీ వాహనాలు పనిచేయకపోవడం వల్ల ఎండలో భక్తులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారని బాలాజీ తెలియజేశారు. నిత్యాన్నదాన సత్రం కూడా దేవాలయానికి దూరంగా ఏర్పాటు చేయడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని బాలాజీ పేర్కొన్నారు. తక్షణమే ద్వారకాతిరుమలలో కోవిడ్ నిబంధనలను ఎత్తివేసి గతంలో వలె భక్తులకు భగవంతుని దర్శనం కల్పించాలని బాలాజీ డిమాండ్ చేశారు. కొంతమంది అధికారుల ఏకపక్ష నిర్ణయం వల్ల భక్తులు యొక్క మనోభావాలు దెబ్బతింటున్నాయని అది హిందూ సమాజానికి మంచిది కాదని బాలాజీ తెలియజేశారు. ద్వారకాతిరుమలలో రూములు కూడా భక్తులకు అందుబాటులో ఉండటం లేదని తక్షణమే దేవాలయానికి రూములకు అనుసంధానం చేస్తూ ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని బాలాజీ కోరారు. ద్వారకా తిరుమల కొండపై దేవస్థానం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. పై విషయాలు పేర్కొంటూ ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి దేవాదాయ శాఖ మంత్రి కి శనివారం బాలాజీ వినతి పత్రాలు కూడా పంపారు. హిందూ దేవాలయాలలో ఈ విధమైన భక్తుల మనోభావాలకు వ్యతిరేక చర్యలు ఉండటం వలన హిందూ భక్తులు మనోభావాలు దెబ్బతిని ఇతర మతాల్లోకి మారిపోవడం జరుగుతుందని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు

# రైలుకు అడ్డుగా వెళ్లి ఆత్మహత్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్28(నేటి శుభోదయ): వ్యక్తిగత కారణాల చేత జీవితంపై విరక్తి చెంది జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతానికి చెందిన జాదవ్ శివతేజ 19 అనే యువకుడు రైలుకు అడ్డుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు నిజామాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ చందన్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 08.50 గంటల సమయంలో నిజామాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో కెఎం నెం 461/07-08 వద్ద జాదవ్ శివ తేజ 19,కులం అరె మరాఠి,నివాసం ఎల్లమ్మ గుట్ట,నిజామాబాద్ గుర్తు తెలియని కారణలచే,జీవితం పై విరక్తి చెంది రైలుకు అడ్డుగా వెళ్ళి ఆత్మహత్య చేసుకున్నాడని,ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకొని శవాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు తెలిపారు.మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని రైల్వే ఎస్సై సాయి సాయి రెడ్డి తెలిపారు.8712658591

# కాంగ్రెస్ నేత జావేద్ కు లాభం జరిగినా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్) ::: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత జావేద్ కు ఈ దఫా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అదిష్టానం మరో సారి గుర్తుగా పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ప్రకారం అయన పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు మరి. రాజకీయాల్లోకి వచ్చి పెద్ద మొత్తంలో నష్ట పోయిన నేతల్లో జావేద్ ఒక్కరూ అనడంలో అతిశయోక్తి కాదు మరి. ఇప్పటికైనా అదిష్టానం న్యాయం జరిగేలా చూడాలని తన అభిమానులు కోరుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా 2014, 2018, 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థిగా మొదట ప్రతిపాదించిన పేరు మొహమ్మద్ జావేద్. 2014లో పువ్వాడ అజయ్ కుమార్ పార్టీలో చేరడం, 2018 లో పొత్తు ధర్మంలో భాగంగా సీటును టీడీపీకి కేటాయించడం, 2023లో ప్రకటన తరువాయి అనుకున్న తరుణంలో సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వర రావు పార్టీలో చేరడంతో మహమ్మద్ జావేద్ కు రాని అవకాశం.అయన ఇప్పటికైనా న్యాయం జరిగేలా చూస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇచ్చారు. మూడుమార్లు టికెట్ వస్తుందని ఆశించి బంగపడినా, పార్టీ కోసం పని చేసిన నాయకులు జావేద్. ఇప్పటికీ అయిన క్రింది స్థాయి లో ప్రజా ఆదరణ ఉన్న నేతగా గుర్తింపు పొందిన ముస్లిం మైనార్టీల నేత. ఖమ్మం నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం, అన్ని బూతుల్లోనూ క్రియాశీలక కార్యకర్తలను తయారు చేయడం జావేద్ సాధించిన ఘనతగా అని చెప్పుకోవాలి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో లక్షా 1,35 వేలకు పైగా ముస్లిం ఓటర్లు ఉన్నాయి. అనర్గళంగా తెలుగులో మాట్లాడగలడం, కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలకు నాయకులకు జావేద్ పై అభిమానం, 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన జావేద్ కు అవకాశం ఇవ్వాలని కార్యకర్తల కోరుకోవడం మహమ్మద్ జావేద్ కు సానుకూలంగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరుకే హై క్లాస్, ఇక్కడ మెజారిటీ ఓటర్లంతా బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలే అధికం. ఖమ్మం జిల్లా వాసి కావడం కాంగ్రెస్ పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం, సీమాంధులు కూడా మన వాడే అనుకునే అవకాశం బలంగా ఉండడం జావేద్ గెలుపుకు రాచమార్గమేసే అంశాలు ఎక్కువే అని చెప్పాలి. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మహమ్మద్ జావేద్ నాన్ లోకల్ అని చేస్తున్న ప్రచారాన్ని పసలేని ప్రచారంగా చెప్పుకోవాలి. తెలంగాణ మట్టి వాసన నేలతల్లి గుబల్ లింకులు ఆకలింపు చేసుకున్న మహమ్మద్ జావేద్ నికార్సైన తెలంగాణ బిడ్డ. కెసిఆర్ కేటీఆర్ వారికి రాని నాన్ లోకల్ సమస్య మహమ్మద్ జావేద్ కి ఎందుకు వస్తుంది?? ఖమ్మంలో పార్టీ నిర్మాణం కోసం క్షేత్రస్థాయిలో శ్రమించిన మహమ్మద్ జావేద్. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని అన్ని బూతుల్లో కూడా అంతకంటే ఎక్కువగా శ్రమించే అవకాశం ఉంది. ప్రధానంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో లోని బస్తీలలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడిన ప్రజలే అధికం. వారికేం ఇవ్వాలో వారి అవసరాలు ఏంటో క్షుణ్ణంగా తెలిసిన మహమ్మద్ జావేద్ ఇక్కడ ప్రజలను ఓటర్లను ఆకట్టుకుని కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం సాధించే పెడతారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# హోం మంత్రి పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాటు

## కమిషనర్ సాయి చైతన్య వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జూన్28(నేటి శుభోదయ): కేంద్ర హోంశాఖ మంత్రి పర్యటన సందర్భంగా కేంద్ర బలగాల సమన్వయంతో ఆక్టోపస్,గ్రేహౌండ్స్,స్నైపర్ టీమ్స్,లతో భారీ బందోబస్తు ఏర్పాటు పటిష్టమైన నిఘా వ్యవస్థ,బైనాక్యూలర్ తో అణుక్షణం పర్యవేక్షణ ఏర్పాటు చేయడమైనది పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు.ఈ సందర్భంగా కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకుంటు రాష్ట్రంలోని ప్రత్యేక బలగాలయినటువంటి 2 ఆక్టోపస్ టీమ్ లు,గ్రేహౌండ్స్ టీమ్లు,స్నైపర్ టీమ్స్ లతో పాటు,నిజామాబాద్ జిల్లాలోని స్పెషల్ పార్టీలు టీమ్స్,బి.డి టీమ్స్,డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్ కల్వర్టులు రోడ్లు మొదలగు ప్రదేశాలలో చెక్ చేసి ఏరియా డామినేషన్ చేయడం జరిగింది.గత వారం రోజుల నుండి అన్ని హోటల్స్, రెస్టారెంటులు,రిసార్ట్లను తనిఖీలు నిర్వహించి,ముఖ్యఅతిది పర్యటించే ప్రాతంలోని అన్ని చోట్ల ఇండ్లను తనిఖీలు నిర్వహించడం జరిగింది.అన్ని శాఖలతో సమన్వయం చేస్తు, 10 కి.మీ వరకు పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోనికి తీసుకోవడం జరిగింది.అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.చుట్టు ప్రక్కల ప్రతీ ఇంట్లో ఎవ్వరిని కొత్తవారిని రానివ్వవద్దని తెలియజేయడం జరిగింది. అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనపడితే వెంటనే డయల్ 100 లేదా మీ స్థానిక పోలీసులకు సమాచారం అందించగలరని తెలిపారు.ఈ నేపథ్యంలో అదిలాబాద్,జగిత్యాల,సిరిసిల్ల,నిర్మల్, మెదక్,సిద్దిపేట్,కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది, టి.ఎస్.ఎస్.పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణ కోసం దాదాపు1300 మందితో ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ పర్యటన సందర్భంగా మొదటి నుండి చివరి వరకు దారి పోడువున " సి.సి కెమెరాలు,డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు,బైనాక్యూలర్లతో పర్యవేక్షణ,పాత నేరస్తులపై నిఘా పటిష్ట పర్చడం జరిగింది.కావున ప్రజలందరూ ట్రాఫిక్ సిబ్బందికి, బందోబస్తులో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి సహకరించగలరని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం సర్వే




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్28(నేటి శుభోదయ): ప్రభుత్వ విద్య సంస్థలలో పిడి ఎస్ యూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిడిఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా సిరికొండ మండల అధ్యక్షులు మారుపాక రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా క్షేత్ర స్థాయిలో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి సర్వేలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని,ప్రభుత్వ పాఠశాలల స్తితి గతులు తెలుసుకోవడానికి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,పెరిగిన విద్యారుల సంఖ్యకు అనుగుణంగా క్లాస్ రూమ్స్ నిర్మించాలని,నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు రితీష్ గౌడ్,నవీన్,విశ్వతేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల బలోపేతం లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

## చెరుకు అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్



నేలకొండపల్లి, **(నేటి శుభోదయ):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ పిలుపునిచ్చారు. మండలం లోని మంగ్రాజుపల్లి లో లీలాప్రసాద్ మనవరాలి పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు బ్యాగులు, కుర్చీలను వితరణ గా అందించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్థాయి విద్య ను అందిస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెల్లూరి అనురాధ, లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొర్తి గురవయ్య, ఉపాధ్యాయులు. నాగుల్మీరా అంగన్వాడీ టీచర్ సుజాత నవ్య తదితరులు పాల్గొన్నారు.

# నందిపేట పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్ :జూన్28(నేటి శుభోదయ)నందిపేట్ నందిపేట జిల్లా పరిషత్ హైస్కూల్కు పూర్వ విద్యార్థులు సరోజ-ఉల్లి సుధాకర్ గౌడ్ దంపతులు లక్ష రూపాయల విలువైన డిజిటల్ గ్రీన్ బోర్డులు,సౌండ్ సిస్టమ్ను శనివారం విరాళంగా అందించారు.ఈ బోర్డులుఏడు తరగతులకు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా ఉల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, "ఈ పాఠశాలే నాకు విద్యాబుద్ధులు,క్రమశిక్షణ నేర్పింది.అందువల్లే జీవనంలో ఉన్నత స్థాయికి ఎదిగాను. ఎన్నో దేశాలు చూసినా,ఎంత ఎదిగినా చిన్ననాటి ఊరు,బడి జ్ఞాపకాలే వెంటాడుతాయి. అందుకే ఈ చిన్న కానుక ద్వారా నా బడికి సేవ చేయడం సంతోషంగా ఉంది," అని అన్నారు. ఎల్లప్పుడూ పాఠశాల అవసరాలకు సహకరించడానికి తాము సిద్ధమని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు





# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

## మంచాల మండలంలో రూ 171.50 కోట్లతో పలుఅభివృద్ధి పనులు ప్రారంభం



ఇబ్రహీంపట్నం జూన్ 28 (నేటి శుభోదయ): గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని వాటిని అభివృద్ధి పరచడమే ప్రభుత్వం ధ్యేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు శనివారం రోజున మంచాల మండలంలోని నోముల మంచాల ఎల్లమ్మతండా సత్తితండా ఆంబోత్ తండా లోయపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన రూ. 171.50 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి అధిక నిధులు కేటాయిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గుండెమోని జయమ్మమల్లేష్ మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు కాంగ్రెస్ పార్ట మండల అధ్యక్షులు వీరామిరెడ్డి బి రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య మీ ప్రేమ కుమార్ రెడ్డి పల్నాడు జయానందం జె వెంకటేష్ వేణుగోపాలరావు రమేష్ మిద్దె శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ నాయక్ మోతి రామ్ నాయక్ రాజ్ కుమార్ సురేష్ శివ శంకర్ నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రోటోకాల్ విషయంలో కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి




కడ్తాల్,జూన్ 28(నేటి శుభోదయ): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొత్త ఆనవాయితీ తీసుకొస్తే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వ అధికారులు రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు.బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకుల హెచ్చరిక.ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో 8 కమర్షియల్ దుకాణ సముదాయాలను అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రోటోకాల్ కు విరుద్ధంగా ప్రోటోకాల్ లేని వ్యక్తులతో ప్రారంభోత్సవాలు చేయడం సమంజసం కాదని ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాకు ఆహ్వానించకుండా అవమానపరచడంపై బిఆర్ఎస్ నాయకులు కడ్తాల్ జివిజి అధ్యక్షులు సిద్దిగారి సురేష్,కంబాలపల్లి శ్రీకాంత్ లు మండిపడ్డారు.శనివారం వారు కడ్తాల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారులు అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని ప్రోటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే ముమ్మందు కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చెప్పినట్టు అధికారులు నడుచుకోవడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని వారన్నారు.ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాను కార్యక్రమానికి ఆహ్వానించకుండా ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకంలో పేరు లేకుండా చేయడం చూస్తుంటే కావాలనే ఇదంతా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన కుట్రగా భావించాల్సి వస్తుందని ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు కల్వకుర్తి ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగితే ప్రతిపక్ష పార్టీలకు చెందిన రైతులతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను ఆహ్వానించకుండా అవమానపరచడం ఎమ్మెల్యే విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమం ఏది జరిగిన ప్రోటోకాల్ లో లేని వ్యక్తులు ప్రారంభోత్సవాలు చేయడం సభ వేదికపై కూర్చోవడం జరుగుతుందని ఈ విషయమై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ప్రోటోకాల్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగళ్ల మహేష్,ఒగ్గు మహేష్,నింగారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌలె జగన్నాథం జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:జూన్28(నేటి శుభోదయ)నందిపేట్ అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం జన్మదినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్మూర్లో చిన్నారులకు బిస్కెట్లు,ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వీరు దీర్ఘాయుష్కంతో జాతి అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరుతూ విశ్వకర్మ నాయకులు నూనె గంగాధర్, ప్రశాంత్,నరసయ్య, రవి, నితీష్, రవితేజలు పాల్గొన్నారు.



## బోనాల పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం




సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** జూన్ 28, 2025.: ఈనెలలో జరగనున్న ఆషాఢం బోనాల జాతరకు ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవంచానియా




సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో శాంతి సమావేశం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బొనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తాగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు. మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా పటేల్ రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పనులను పర్యవేక్షణ

**తులేకలన్ గ్రంథాలయ ఏర్పాటు**

**ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేష్**



ఇబ్రహీంపట్నం జూన్ 28 ( నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకాలన్ (పేతుళ్ళ) గ్రామ గ్రంథాలయం పనులని పర్యవేక్షణ చేస్తున్న ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ గారు ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పేతుళ్ళ గ్రామా అభివృద్ధి కొరకు గతం లో స్థానిక ఎం ఎల్ ఏ మల్రెడీ రంగారెడ్డి గారి సహకారంతో దాదాపు 1 కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది వాటితో సీసీ రోడ్స్, అందరిగ్రీనేజ్ వ్యవస్థనీ నిర్మాణం చెయ్యడం జరిగింది గ్రామ స్కూల్ లో అంగన్వాడీ, టాయిలెట్స్ అతి త్వరలో నిర్మాణాలు మొదలవడం జరుగుతుంది ఇప్పటికే గ్రామ గ్రంథాలయం నిర్మాణం మొదలు పెట్టడం జరిగింది కానీ వాటికీ మొదటి నుండి గ్రామ బి ఆర్ ఎస్ మరియు ఇతర రాజకీయ పార్టీల నాయకులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు కొన్ని పనులకు అడ్డుగా నిలుస్తు గ్రామ అభివృద్ధికి అద్దంకిగా నిలుస్తున్నారు వాటిని వాళ్ళ ఎత్తుగడలను ఎప్పటికప్పటికి కాంగ్రెస్ పార్టిగా తిప్పి కొడుతు ముందుకు వెళ్లడం జరుగుతుంది ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని కుయుక్తులు పన్నిన్న కాంగ్రెస్ పార్టీ ఈ గ్రామం లో ఉన్నంత వరకు గ్రామ అభివృద్ధినీ ఎవరు ఆపలేరు గ్రామ ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగానే ఉంటుంది అందులో భాగంగానే మళ్ళీ మన ఎం ఎల్ ఏ మల్రెడీ రంగారెడ్డి గారు మరో 10 రోజుల్లో 1కోటి 50లక్షలతోటి సీసీ రోడ్స్, అండర్గ్రానేజ్ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరగబోతున్నాయి ఈ సందర్బంగా తులేకాలన్ గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న మన ఎం ఎల్ ఏ మల్రెడీ రంగారెడ్డి గారికి నా తరుపున మా గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు కాంక్షలు తెలియజేస్తున్నాములిఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాతిరుమల్ రెడ్డి అచ్చన శివ కోడూరి మహేష్ పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

పాఠశాలలు పచ్చదనం తో కళకళలాడాలి



నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య తో పాటు పలు అంశాల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో గడ్డి లేకుండా శుభ్రం చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా అప్రమతంగా ఉండాలని




సూచించారు. విద్యార్థుల సంఖ్య ను -పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి గడ్డి లేకుండాఅప్రమతంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ను పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి గడ్డి లేకుండా ఎప్పటికప్పుడు తీయించాలని సూచించారు. వివిధ రకాల పూల మొక్కలతో కళకళలాడే విధంగా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొర్తి గురవయ్య, ఉపాధ్యాయులు నాగుల్మీరా, పంచాయతీ కార్యదర్శి రామారావు, అంగన్వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

విజయవాడ, జూన్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గన్నవరం నియోజకవర్గంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. తేలప్రోలు, వీరవల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోను మల్లవల్లి గ్రామంలోనూ 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లు శిథిలావస్థకు చేరి తరచూ



అవాంతరాలు ఏర్పడుతుండటంతో స్థానికులు సమస్యను ఎమ్మెల్యే వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన యార్లగడ్డ ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి నిధులు మంజూరు చేయించారు. దీంతో బాపులపాడు మండలం వీరవల్లి, తేలప్రోలు విద్యుత్ ఉప



కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ అవాంతరాలను తొలగించేందుకు రూ. 2.3 కోట్ల ఖర్చుతో నూతన లైన్ల నిర్మాణానికి కానుమోలు 132 కెవి విద్యుత్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరా కు నూతన లైన్ల నిర్మాణం విద్యుత్ స్తంభాల మార్పు కోసం 3.5 కోట్ల ఖర్చుతో చేపట్టిన నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ లైన్ల స్థానంలో కొత్త లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాలు విద్యుత్ లైన్ల మార్పులు పూర్తయ్యాయని అవసరమైన చోట సత్వరమే లైన్ల మార్పుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గృహ అవసరాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్తు లైన్ల మార్పు నూతన లైన్ల నిర్మాణం నిమిత్తం గన్నవరం నియోజకవర్గానికి రూ.53 కోట్ల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చేస్తున్నారని, గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా గణనీయంగా పెరిగిన విద్యుత్ బిల్లుల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్సీ సత్యానంద్ ఏడిఈ బి శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, దయ్యాల రాజేశ్వరరావు, ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, కొమ్మారెడ్డి రాజేష్, మూల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని బుజ్జి, వేగిరెడ్డి పాపారావు, మున్నంగి బాబురావు, బేతాళ ప్రమీల రాణి, ధన్నే దుర్గారావు, చింతల వెంకట శివ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు**

**ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి**

**ప్రతి ఏ.ఈ.ఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు**

**ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి**

**వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం,**(నేటి శుభోదయ):** రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు. ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలియజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచురల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు. పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి





పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేచురల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**వన మహోత్సవానికి పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి**

**పెనుబల్లి ఎంపిడివో కార్యాలయంలో వన మహోత్సవం,**

**ఉపాధి హామీ పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం,**(నేటి శుభోదయ):** వన మహోత్సవం క్రింద నిర్దేశిత లక్ష్యాన్ని అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, వన మహోత్సవ కార్యాచరణ, ఉపాధి హామీ పథకం అమలుపై పెనుబల్లి మండల ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవ మనుగడకు చెట్ల ఆవశ్యకత దృష్ట్యా, వన మహోత్సవం క్రింద మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేపట్టాలన్నారు. మొక్కలు నాటుటకు పటిష్ట ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలన్నారు. ఏ మొక్క, ఏ రోజు, ఎక్కడ నాటుతారు, వాచ్ అండ్ వార్డ్ తదితర విషయాలు స్పష్ట పరచాలన్నారు. నాటిన మొక్కల పరిరక్షణ చేయాలని, వంద రోజులు వాటిని జాగ్రత్తగా కాపాడితే, ఆ తర్వాత అవి మనుగడ పొందుతాయన్నారు. నర్సరీల్లో ఎన్ని మొక్కలు లభ్యంగా ఉన్నవి, మొక్కలు నాటుటకు ఎన్ని ప్రదేశాలు గుర్తించింది ప్రణాళికలో ఉండాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కొరకు 8 ఫీట్ల పైబడిన ఎత్తు గల మొక్కలు నాటాలన్నారు. హైవే ఎంత పరిధి ఉన్నది చూసుకొని, రోడ్డుకిరువైపుల కిలోమీటర్ కు 400 చొప్పున మొక్కలు నాటుటకు కార్యాచరణ చేయాలన్నారు. నాటిన



మొక్కల సంరక్షణ బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీకి అప్పగించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో ఏపుగా పెరిగి, మంచి నీడ నిచ్చే వేప, మర్రి, రావి, జువ్వి, నేరేడు లాంటి వాటిని ఎంచుకోవాలన్నారు. ఉపాధి హామీ క్రింద మండల టార్గెట్ ను కలెక్టర్ సమీక్షించారు. ఎన్ని పని దినాలు, ఏ ఏ పనులు చేపట్టారు, మేజర్ పనులు ఏవి చేపట్టినవి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉపాధి హామీ లో మెటీరియల్, వేజ్ క్రింద ఎంత మొత్తం ఖర్చయింది అడిగి తెలుసుకున్నారు. రోజువారీ కూలీ రూ. 280 ఇస్తున్నట్లు, దీనిని 300 ఇచ్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఫిష్ ఫాడర్ పాండ్స్, సిసి రోడ్లు, క్యాటిల్ షెడ్లు ఎక్కువగా చేపట్టాలన్నారు. ఫిష్ ఫాడర్ పాండ్స్ తో ఉపాధితో పాటు, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, పెనుబల్లి ఎంపిడివో డి. అన్నపూర్ణ, తహశీల్దార్ నారాయణ మూర్తి, ఏపివో బి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సంస్థలపై దాడులు గర్హనీయం - యల్లంపల్లి వేణు



ఏన్కూర్,**(నేటి శుభోదయ):** హైదరాబాద్ మహా టీవీ కార్యాలయం పై దుండగుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏన్కూర్ తెలుగు యువత అధ్యక్షులు యల్లంపల్లి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల వాణి, మనోభావాలు వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలని, మహా టీవీ కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియచేయాలని, వివరణ కోరాలని లేదా ఖండన అడగవచ్చని, అలాకాకుండా ఇటువంటి దాడులు క్షమార్హం కాదని, మహా టీవీ పై దాడిచేసిన వారిని తక్షణమే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యల్లంపల్లి వేణు ప్రభుత్వాన్ని కోరారు. మహా టీవీ యాజమాన్యానికి ఆయన సంఘీభావం తెలిపారు.

## చుక్కాపూర్ శ్రీ కనకదుర్గ ఆలయంలో దొంగతనం

**కేసును 16 గంటల్లో ఛేదించి నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు**

**క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా ను అభినందించిన ఎస్సై, పోలీస్ సిబ్బంది**

తలకొండపల్లి**(నేటి శుభోదయ):** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామం లో శుక్రవారం మధ్య




రాత్రి శ్రీ కనకదుర్గ ఆలయ దొంగతనం కేసుకు సంబంధించి నిందితుడి గుర్తించి పోలీసులు అరెస్ట్ చేశారు.స్థానిక ఎస్సై ఎ.శ్రీకాంత్ వివరాల ప్రకారం చుక్కాపూర్ గ్రామం లో శుక్రవారం మధ్య రాత్రి శ్రీ కనకదుర్గ ఆలయ దొంగతనం జరిగిందని ఆంజనేయ శర్మ పూజారి దరఖాస్తు ఇవ్వగా ఎస్సై ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువా సీసీ కెమెరాలు ద్వారా నిందితుని గుర్తించి పోలీసులు తమదైన శైలితో విచారణ చేయగా నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు.ఆమనగల్ పట్టణానికి చెందిన ముక్కరి లక్ష్మణుడు నేను గత కొన్ని నెలల నుండి మద్యం కి అలవాటు పడి.మేస్త్రి గా పనిచేసిన డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనం చేయడం మొదలు పెట్టాడు.గతంలో కూడా పడమటి తండా,మాడుగుల మండలం పెద్ద మాడుగుల గ్రామంలో, ఆమంగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎర్రబీక్య తండా టెంపుల్స్ లో దొంగతనం చేశాడు.నిందితుని నుంచి ద్వారా 10600/- వేల రూపాయల నగదు ఒక సెల్ ఫోన్ సాధీనపరుచుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.ఈ కేసు చేదించడంలో కీలకపాత్ర వహించిన క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువాను అభినందించి ఎస్ఐ ఎ.శ్రీకాంత్ క్యాష్ రివార్డ్ అందించడం జరిగింది.

## ఎంఈఓ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు,జూన్ 28(నేటి శుభోదయ):ఆమనగల్లు మండలం చెన్నంపల్లి గ్రామపంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ పాండు, సి ఆర్.పి కిషన్,హెడ్ మాస్టర్ రామచంద్ర,టీచర్ విజయ,గ్రామ యువకులు,పెద్దలు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ గ్రామంలో విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించేటట్టు తల్లిదండ్రులకు సూచనలు చేశారు.అదేవిధంగా గ్రామ యువకులు మన ఊరిలో విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు పంపించడం ద్వారా మన ఊరిలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల మూసివేయడం జరుగుతుందని సమావేశంలో తల్లిదండ్రులకు ఎంఈఓ తెలియజేశారు.మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా చెన్నంపల్లి గ్రామ పాఠశాల్లో వంట మనిషిగా పని చేసినటువంటి గౌని చంద్రకళ కు సకాలంలో వంట చేయడానికి బిల్లులు రాకపోవడం వలన వంట చేయడానికి ఇబ్బందులకు గురయ్యారు.ఈ విషయాన్ని స్కూల్ హెడ్ మాస్టర్ రామచందర్,తెల్లమల్ల రవికుమార్ కి తెలియజేయడం జరిగింది.తన వంతు సహాయంగా ఒక సంవత్సరానికి గానూ నెలకు రూ.1000/-లు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు.గ్రామ యువకులు అందరి సమక్షంలో రూ.5000/-లు ఎంఈఓ చేతుల మీదుగా గౌని చంద్రకళకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లేష్,రాములు,వెంకటేష్,శ్రీశైలం,శివ,తోకల మహేష్,కరుణ,నరసమ్మ, పరమేష్, చెన్నకేష్, గోపాల్,కృష్ణ,నరసింహ,ఏం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావుకు ఘన నివాళి



### శ్రద్ధాంజలి ఘటించిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు

ఆమనగల్లు,జూన్ 28(నేటి శుభోదయ): దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,పిసిసి కార్యదర్శి మధుసూదన్ రెడ్డి పీవీ నర్సింహా రావు చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అమెరికా రాజధానిలో ఘన సత్కారం..





విజయవాడ, జూన్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : నందిగామ నియోజకవర్గ ఏపీ ప్రభుత్వ విప్,యువ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అమెరికా రాజధానిలో ప్రవాస భారతీయులు, వారి తల్లి దండ్రుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. విద్యావంతురాలు, ఘన రాజకీయ వారసత్వ విలువలతో తెలుగుదేశం పార్టీ విప్ గా, ప్రజా సేవలో పోతున్న సౌమ్యను తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు అభినందించారు. భాను మాగులూరి, సతీష్ చింతా మరియు రంజిత్ కోమటి ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరచారు. ఆంధ్ర రాష్ట్ర ప్రగతి ఈనాడు చర్చనీయ నాయకుడు చంద్రబాబు నాయుడి నాయకత్వంలో పనిచేస్తున్న తంగిరాల సౌమ్య లాంటి యువ ఎమ్మెల్యేలదే అని ప్రవాసుల తల్లి దండ్రులు తెలిపారు. వారి తండ్రి ప్రభాకరావు గారితో గల గత అనుభవాలను నెమరేసి ఎన్నారైలు పంచుకున్నారు. సౌమ్య మాట్లాడుతూ ప్రవాసులు విజ్ఞానవంతులని రాష్ట్ర ప్రగతికి, యువత భవితకు ఇక్కడ మీరు, అక్కడ మేము కల్సి సమిష్టిగా ముందుకెళ్లాలని.. ముఖ్యంగా యువత సాంకేతిక రంగంలో అవకాశాలను అందిపుచ్చుకొని ప్రపంచ వేదికపై సత్తా చాటాలని.. సప్త సముద్రాలు దాటి ఇంత మంది తెలుగు వారు తమ ఆత్మీయతను పంచుకోవటం సగౌరవంగా భావిస్తున్నానన్నారు..

## రైతు గోనె సంచుకు 60 రూపాయలు ఇవ్వాలి



### రైతు సంఘాలు వినతి

ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం మార్కెట్లో రైతు ధాన్యం గోనె సంచుకు 60 రూపాయలు చొప్పున రైతుకి ఇవ్వాలని రైతు సంఘాలు నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగ్ర హనుమంతరావు కు శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ సంవత్సరానికి గోనె సంచులకు ఐదు లక్షల రూపాయలు రైతు నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు అడప రామకోటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాది నేని రమేష్, రైతు సంఘ నాయకులుఎస్ కే మీరా, నాగేశ్వరరావు, శేఖర్ గౌడ్ తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన రష్మితకు ల్యాప్‌టాప్ బహూకరణ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం,(నేటి శుభోదయ): ఇందూరి రష్మిత 2025 సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 996/1000 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందింది. ఈ అపూర్వ విజయాన్ని డిస్ట్రిక్ ఎన్నారై ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ల దృష్టికి తీసుకెళ్లారు. నగరపాలక సంస్థ కమిషనర్ చొరవతో, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ సమక్షంలో రష్మితను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా, ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి ఉపయోగపడేందుకు 70 వేల రూపాయల విలువ గల హెచ్పి ల్యాప్‌టాప్‌ను కలెక్టర్ చేతుల మీదుగా బహూకరించారు. తన ప్రతిభకు తగిన గుర్తింపుగా రష్మిత, తమిళనాడు తంజావూరులోని శాస్త్ర యూనివర్సిటీలో బిటెక్ సిఎస్ఇ కోర్సులో సీటు సాధించింది. అయితే కుటుంబ పేదరికం కారణంగా చదువును కొనసాగించడంలో తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి. తండ్రి సత్యనారాయణ ముత్తగూడెం గ్రామం లో ఒక ప్రైవేటు స్కూల్లో చిన్న ఉద్యోగి. ఈ నేపథ్యంలో ఆమె జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్, ఎన్నారై ఫౌండేషన్ లను సంప్రదించింది. కేవలం పేదరికం కారణంగా ఒక ప్రతిభాశాలి తన బంగారు భవిష్యత్తును కోల్పోకూడదు" అనే తాత్పర్యంతో ముగ్గురు అధికారులు రష్మితకు ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వారు రష్మితకు "విద్యే నీకు ప్రపంచానికి పరిచయం. కష్టపడి చదువుకుంటే విజయాలు నిన్ను అనుసరిస్తాయి" అంటూ ప్రోత్సహక వాక్యాలు చెప్పారు.దాతల సహకారం తో తనకు కళాశాల ఫీజులు కట్టడానికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిద్ధంగా ఉన్నట్లు కార్యదర్శి బండి నాగేశ్వర్ రావు తెలిపారు.



# ఆటోనగర్‌లో పార్క్ చేసిన లారీల నుండి డీజిల్ చోరీ చేసిన ముగ్గురు నిందితులను పట్టుకున్నపెదకాకాని పోలీసులు

(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం):

గుంటూరు జిల్లా - పెదకాకాని పోలీస్ స్టేషన్ తేదీ: 28.06.2025:ఆటోనగర్‌లో పార్క్ చేసిన లారీల నుండి డీజిల్ చోరీ చేసిన ముగ్గురు నిందితులను పట్టుకున్నపెదకాకాని పోలీసులు. నిందితుల వద్ద నుండి చోరీ చేసిన డీజిల్ మరియు నేరంలో ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. పెదకాకానిపోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ ప్రాంతంలోని లారీ మెకానిక్ షెడ్డులో 24.06.2025 తేదీ తెల్లవారు జామున 04:00 గంటల సమయంలో డీజిల్ చోరీ జరిగినట్లు వచ్చిన సమాచారం మేరకు లారీఓనర్ అయిన విశ్వనాధ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం సిఆర్ నెం.252/2025 యూ/ఎస్ 303(2) బిఎన్ఎస్ నమోదు చేయడం జరిగింది. ఈ కేసును ప్రాధాన్యతగా తీసుకున్న పెదకాకాని పోలీసు స్టేషన్ సిఐ గారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విశ్వసనీయ సమాచారాన్ని సేకరించారు. ఆ క్రమంలో 27.06.2025 తేదీనా పోలీసు సిబ్బందికి వచ్చిన సమాచారం ప్రకారం పోలీసులు ఒక ఆటోను అందులో ఉన్న ముగ్గరు వ్యక్తులనుఅదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 130 లీటర్ల డిజిల్ ను రికవరీ చేసినారు. అరెస్టయిననిందితుల వివరాలు: 1. షేక్ మున్నా, వయస్సు 21 సంవత్సరాలు, ఆనంద్‌పేట్ 7వ లైన్, పోన్నూరు రోడ్, గుంటూరు 2. షేక్ నాగూర్, వయస్సు 28 సంవత్సరాలు, ఫైర్ స్టేషన్ దగ్గర, పోన్నూరు రోడ్, గుంటూరు 3. సయ్యద్ అజాస్, వయస్సు 22 సంవత్సరాలు, సుద్దపల్లి డొంక, గుంటూరు. పోలీసుల విచారణలో ముగ్గరు నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు, వారు తెలిపిన ప్రకారం, తాము తక్కువ సమయంలోఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో అందరు కలిసి లారీల డీజిల్ట్యాంకులను పగులకొట్టి అందులో నుండి డీజిల్ చోరీ చేసినారు. నిందితులను న్యాయస్థానంలో హాజరు పరచి జ్యుడిషియల్కస్టడీకి తరలించారు. ఈ కేసును విచారణ పెద్దకాకాని సిఐ గారి ఆధ్వర్యములో జరిగినది,ఆ బృందంలో పెడకాకాని ఎస్ఐ మేరాజ్గారు, హెడ్కానిస్టేబుల్ శ్రీనివాసరావు గారు, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, ఇర్ఫాన్, సుధాకర్ తదితరులు ఉన్నారు. పౌరులందరూ తమ పరిధిలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్స్టేషన్‌కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. గుంటూరు జిల్లా పోలీసుశాఖ ప్రజల భద్రత మరియు ఆస్తి రక్షణకు కట్టుబడి ఉన్నది. పత్రికా ప్రకటన గుంటూరు జిల్లా -పెదకాకాని పోలీస్ స్టేషన్ తేదీ: 28.06.2025 ఆటోనగర్‌లో పార్క్ చేసిన లారీల నుండి డీజిల్ చోరీ చేసిన ముగ్గురు నిందితులను పట్టుకున్నపెదకాకాని పోలీసులు. నిందితుల వద్ద నుండి చోరీ చేసిన డీజిల్ మరియు నేరంలో ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. పెదకాకానిపోలీస్



స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ ప్రాంతంలోని లారీ మెకానిక్ షెడ్డులో 24.06.2025 తేదీ తెల్లవారు జామున 04:00 గంటల సమయంలో డీజిల్ చోరీ జరిగినట్లు వచ్చిన సమాచారం మేరకు లారీఓనర్ అయిన విశ్వనాధ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం సిఆర్ నెం.252/2025 యూ/ఎస్ 303(2) బిఎన్ఎస్ నమోదు చేయడం జరిగింది. ఈ కేసును ప్రాధాన్యతగా తీసుకున్న పెదకాకాని పోలీసు స్టేషన్ సిఐ గారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విశ్వసనీయ సమాచారాన్ని సేకరించారు. ఆ క్రమంలో 27.06.2025 తేదీనా పోలీసు సిబ్బందికి వచ్చిన సమాచారం ప్రకారం పోలీసులు ఒక ఆటోను అందులో ఉన్న ముగ్గరు వ్యక్తులనుఅదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 130 లీటర్ల డిజిల్ ను రికవరీ చేసినారు.

**అరెస్టయిననిందితుల వివరాలు: 1. షేక్**

మున్నా, వయస్సు 21 సంవత్సరాలు, ఆనంద్‌పేట్ 7వ లైన్, పోన్నూరు రోడ్, గుంటూరు 2. షేక్ నాగూర్, వయస్సు 28 సంవత్సరాలు, ఫైర్ స్టేషన్ దగ్గర, పోన్నూరు రోడ్, గుంటూరు 3. సయ్యద్ అజాస్, వయస్సు 22 సంవత్సరాలు, సుద్దపల్లి డొంక, గుంటూరు. పోలీసుల విచారణలో ముగ్గరు నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు, వారు తెలిపిన ప్రకారం, తాము తక్కువ సమయంలోఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో అందరు కలిసి లారీల డీజిల్ట్యాంకులను పగులకొట్టి అందులో నుండి డీజిల్ చోరీ చేసినారు. నిందితులను న్యాయస్థానంలో హాజరు పరచి జ్యుడిషియల్కస్టడీకి తరలించారు. ఈ కేసును విచారణ పెద్దకాకాని సిఐ గారి ఆధ్వర్యములో జరిగినది,ఆ బృందంలో పెడకాకాని ఎస్ఐ మేరాజ్గారు, హెడ్కానిస్టేబుల్ శ్రీనివాసరావు గారు, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, ఇర్ఫాన్, సుధాకర్ తదితరులు ఉన్నారు. పౌరులందరూ తమ పరిధిలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్స్టేషన్‌కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. గుంటూరు జిల్లా పోలీసుశాఖ ప్రజల భద్రత మరియు ఆస్తి రక్షణకు కట్టుబడి ఉన్నది.

## పోలవరం నిర్వాసితుల సమస్యలు విన్నవించా!...

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండిమేని లీలాకృష్ణ నాగేంద్ర ప్రసాద్...



వి.ఆర్.పురం,జూన్28(ఆంధ్రపత్రిక ప్రతినిధి): వరరామచంద్రాపురం,మండల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులసమస్యలపై! ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలా రెడ్డి,కి జిల్లా అధ్యక్షులు శతకం బుల్లి బాబు,తోకలిసి ప్రస్తుత పరిస్తితులను, విన్నవించామని వరరామ చంద్రాపురం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండిమేనిలీలాకృష్ణ నాగేంద్ర ప్రసాద్, వివరించారు. శనివారం రాజమహేంద్రవరం నగరంలో కాంగ్రెస్ పార్టీముఖ్యకార్యకర్తల, నాయకుల సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగా ముంపుమండలాలప్రజలు పడుతున్నఇబ్బందులువివరించామని,తెలిపారు.బాధితుల పక్షాననిలబడి న్యాయంజరిగేవరకు పోరాటం చేద్దామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాట ఇవ్వడం జరిగిందని వివరించారు.ప్రజలకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని చేసేందుకు కూడా వెనుకాడబోమని చెప్పారని,ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుతో కలిసి నిర్వాసితుల పరిస్థితి క్షుణ్ణంగా వివరించనున్నారు.

## ఇంటి నిర్మాణానికి జె.కె.సి.టి! ట్రస్ట్ ద్వారా ఇంటి సామాగ్రి వితరణ...




వి.ఆర్.పురం,జూన్ 28(నేటి శుభోదయ ప్రతినిధి)చింతూరుమండలం ముకునూరుకు చెందిన!బెల్లల రమణమ్మ కుటుంబానికి జె.కె.సి.టి!ట్రస్ట్ ద్వారా శనివారం ఇంటి నిర్మాణసామాగ్రి 10 సిమెంట్ రేకులు, 10ఇనుప పైపులను అందజేశారు.బెల్లలరమణమ్మ కుటుంబంలో,ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో, ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో జమాల్ ఖాన్,నుఆశ్రయించి ఇంటి నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా కోరడమైనది.అందుకు ఆయన స్పందించి ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు ఇనుప పైపులను బెల్లల రమణమ్మ కుటుంబానికి అందజేశారు.ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాదర్ తదితరులు పాల్గొన్నారు.

## యాడికి లో నీటి సమస్య లేకుండా చూస్తున్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి



యాడికి జూన్ 28 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయం తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలో నీటి సమస్య లేకుండా చేయాలన్న తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం కార్యకర్తలు నీళ్లు వదిలిన ఏరియాలో పర్యటించడం జరిగింది. అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకోగా ప్రస్తుతం యాడికి లో నీటి సమస్య చాలావరకు తగ్గిందని, నీళ్లు బాగా వస్తున్నాయి మనవడా అంటూ కోడూరు నీలకంఠారెడ్డి కి ఒక అవ్వ తెలియచేయడం జరిగింది. కొండ కింద వీధి,సోమప్ప సందు, రజాక్ వీధి, చిన్నవేపాను వీధి, ఎస్సీ కాలనీ, రాములు స్వామి గుడి, అంత్రాలు వీధి ఏరియాలలో నీళ్లు వదిలిన వెంటనే తెలుగుదేశం కార్యకర్త కోడూరు నీలకంఠారెడ్డి, వాటర్ మెన్ దానమయ్య, కరుణాకర్ , దాసు, అంజి లతో పర్యటించి



ఆయా వీధులలో గ్రామ ప్రజలతో మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడని ఎవరికైనా ఎక్కడైనా నీటి సమస్య ఉంటే తెలియజేయాలని ఈ సందర్భంగా వారు ప్రజలతో తెలిపారు.

## వేపకుంట్ల లో న్యూసెన్స్ మందలించిన పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలంలో గల వేపకుంట్ల గ్రామంలో వ్యవసాయ పంపు సెట్ సైలెన్సర్ ను పీకి వేసి , మధ్యాహ్నం పూట పంపుసెట్టు శబ్దం ద్వారా న్యూసెన్స్ చేస్తున్న ఓ వ్యక్తిని శనివారం రఘునాథ్ పాలెం పోలీసులు మందలించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వేపకుంట్ల గ్రామంలో పొట్లపల్లి శీను అనే వ్యక్తి తన వ్యవసాయ మోటర్ పంపు సైలెన్సర్ ను పీకి వేసి , మధ్యాహ్నం పూట ఆ మోటర్ ను నడపటం ద్వారా పెద్ద శబ్దంతో న్యూసెన్స్ సృష్టించాడు. ఈ శబ్దం వల్ల గ్రామంలోని ప్రజలు ఉలిక్కిపడి , ఒకసారి గా బయందోళనకు గురయ్యారు. ఇదేంటి ఇలా చేస్తున్నావు ? అనే ప్రశ్నించే వాళ్ళపై విరు చుకుపడటంతోపాటు నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ తాను మోటర్ ను ఇంతే నడుపుతానని పేర్కొనడంతో కొందరి ఫిర్యాదు మేరకు పోలీసులు శ్రీను ఇంటికి వచ్చి , మోటార్ను పరిశీలించి , మందలించి , వెళ్ళిపోయారు.



## ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు మదన్ ను సన్మానించి ఆకుపాటి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/పామూరు): ఒంగోలు



నగర తెలుగుదేశం పార్టీకి నూతన అధ్యక్షులు గా ఎన్నికైన బండారు మదన్ ను ఒంగోలులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సోదర సమానులైన బండారు మదన్ నేతృత్వంలో ఒంగోలు పట్టణంలో టిడిపి పటిష్ట స్థితికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు

## "ఊరి చివరి మనిషి" -రిటైర్డ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జుంటిపల్లి రాములు ఆత్మకథ గ్రంథావిష్కరణ




సికింద్రాబాద్ జిల్లా నేటి శుభోదయ ప్రతినిధి సాయి : రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జుంటిపల్లి రాములు రాసిన ఆత్మకథ "ఊరి చివరి మనిషి" శుక్రవారం జరిగిన ఒక వేడుకలో ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ అధికారి, రాజకీయ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రముఖ సీనియర్ అడ్వకేట్ హెచ్. సుధాకర్ రావు, ప్రముఖ సినీనటుడు సుమన్ హాజరై ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాములు ప్రేరణాత్మక జీవయానాన్ని వారు ప్రశంసించారు. ఊరి చివరి మనిషి" అనేది పోలీస్ అధికారుల వ్యక్తిగత జీవితాల్లో వారు ఎదుర్కొనే భావోద్వేగ, సామాజిక, వ్యక్తిగత సవాళ్లను హృదయవిదారకంగా చిత్రించే ఒక శక్తివంతమైన రచనగా వారు పేర్కొన్నారు. అధికారిక వేషానికి ఆవరణగా ఉన్న నిజమైన జీవితాన్ని రచయిత స్పష్టంగా ఆవిష్కరించగా, కుటుంబాల నుండి దూరంగా గడిపే కాలం, సామాజికంగా ఎదురయ్యే ఒంటరితనము, వృత్తి ఒత్తిడులు, మానసిక ఆంతర్యం వంటి అనేక సమస్యలు పాఠకుల ముందుకు తెచ్చారని వివరించారు. అనేక ఒడిదుడుకులు, అవరోధాలను ఎదుర్కొంటూ రాములు తన జీవితం ధైర్యం, నిజాయితీ, స్థైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి దశలో సాహసంగా ముందుకు సాగిన ఆయన కథ, కష్టాలను జయిస్తూ సేవ విలువలతో జీవితం ఎలా విజయవంతం అవుతుందో సూచిస్తుందని వెల్లడించారు. పోలీస్ వృత్తి వెనుక ఉన్న మానవీయతను ప్రతిబింబించే రచనగా అభివర్ణిస్తూ, ఇది భవిష్యత తరాలకు ప్రేరణనిచ్చే వాస్తవ సంఘటనల సంపుటిగా కొనియాడారు. "ఊరి చివరి మనిషి" ఒక సాధారణ ఆత్మకథ మాత్రమే కాదు ం ఇది సేవలో ఉండే ఎన్నో కనపడని హీరోల పట్ల నివాళిగా నిలుస్తుంది. వీరు తమ వ్యక్తిగత బాధలను మౌనంగా భరిస్తూనే దేశానికి సేవ చేస్తారు. రాములు జీవితం, ప్రామాణికతతో బతికి గౌరవంగా ముందుకు సాగాలనుకునే వారికి ఒక దీపస్తంభంలా మారుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు.

## రేషన్,పెట్రోల్ బంక్,వ్యాపార సంస్థలను తనిఖీ చేసిన తహసిల్దార్ వాసుదేవరావు





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం లోని పలు వ్యాపార సముదాయాలను,



రేషన్ షాపులను, పెట్రోల్ బంకులను తనిఖీ చేసి సంబంధిత యజమానులకు పలు సూచనలను చేసిన పామూరు తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాలు, నాణ్యత లో ఎటువంటి లోపాలు ఉండకూడదని వ్యాపారస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో జీవి అరవిందా రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మార్పు ఆద్వర్యంలో శాంతి నిలయంకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

### మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ లోని మానసిక దివ్యంగుల



రాథోడ్, బోనకల్ , **(నేటి శుభోదయ):** శాంతి నిలయంకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం తల్లాడ మండలం రామానుజారం గ్రామానికి చెందిన పసుపులేటి హరిబాబు, శాంతి నిలయం సందర్శించి దివ్యంగుల అవసరముల నిమిత్తం రూ" 10 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, మాట్లాడుతూ. మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా వచ్చి మానసిక వికలాంగుల పిల్లలకు సహాయం చేసిన పసుపులేటి హరిబాబు, ప్రత్యేకంగా అభినందించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శాంతి నిలయం దివ్యంగ చిన్నారులకు చేయూత అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ బిజిలీ, శ్యామల, రోసాలియా తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

రాజేంద్రనగర్ **(నేటి శుభోదయ):** 1984-85వ విద్యా సంవత్సరంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ నెల 29న ఆదివారం సమావేశం కానున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 175 వద్ద గల ఇంపిరియా బ్యాంకెట్ హాల్ లో ఈ సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. తమకు చిన్ననాడు పాఠాలు చెప్పిన గురువులు అనంతరెడ్డి, శ్రీరామ మూర్తి, జంగయ్య, కమల, గాబ్రియేలమ్మ టీచర్లను పిలిచి ఈ సందర్భంగా సన్మానించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆ నాడు కలసి చదువుకున్న 62 మంది విద్యార్థులు. 22 మంది విద్యార్థినీలు ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో తమ కుటుంబ సభ్యులతో కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు. చేసుకోనున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుతం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డాక్టర్ ఎం.సుగుణారెడ్డి, ఉ పాధ్యాయులు బాబురావు ను పిలిచి సన్మానించనున్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందచేయడానికి ఈ సందర్భంగా చర్చించనున్నట్లు తెలిపారు.

## ఏ.వో!మాట్లాడి రైతుల సమస్య పరిష్కారం చేశారు...

### త్వరలో వి.ఆర్.పురంలో...సమావేశం... - ఎమ్మెల్సీ అనంత బాబు



వి.ఆర్.పురం,జూన్28(నేటిశుభోదయ ప్రతినిధి): వి.ఆర్.పురంలోమండల కేంద్రంలో త్వరలో సమావేశం నిర్వహిస్తామని,ఎటపాక మండలం పురుషోత్తపట్నం, సమావేశంలోఎమ్మెల్సీ అనంత బాబు,చెప్పారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ!నాయకులు కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.వి.ఆర్. పురం,మండలపార్టీ పరిస్థితి గురించి,కార్యకర్తల సమస్యలు, బాధలు గురించి వివరించిన, వై.సీ.పీ.వి.ఆర్.పురం,మండల నాయకులు.ముంపుపేరు చెప్పి!వి.ఆర్.పురం,మండలం లో సబ్సిడీ వరి విత్తనాలు,ఇవ్వటం లేదని, అలాగే అన్నదాత సుఖీభవ ఆన్లైన్ చేయటంలేదని,మండల నాయకులు ఎమ్మెల్సీ అనంతబాబుకి,విన్నవించారు. వెంటనే అగ్రికల్చర్ ఏ.వో! తో ఫోన్ లో మాట్లాడి విత్తనాలు ఇవ్వాలని చెప్పగా ఇస్తామని చెప్పారు.అలాగే వి.ఆర్.పురం!మండలంలో కార్యకర్తల మీటింగ్ కూడా త్వోరలో పెడతామణి అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ,జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు,చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు,మండల కమిటి సభ్యులు బంధం రాజు,ఎస్.సి,సెల్ నాయకులు వెంగళ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు లాలాపేట పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన డి.ఎస్.పి. అబ్దుల్ అజీజ్



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): లాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ డిఎస్పీ గారైన అబ్దుల్ అజీజ్ గారు కౌన్సిలింగ్ చేస్తూ ఎటువంటి నేరాల్లో పాల్గొనిన ఎడల సిడి యాక్ట్ ప్రయోగిస్తామని చెప్పి , నేర ప్రవృత్తిని మానుకొని, సమాజంలో ప్రజానీకం తో మంచిగా మెలగాలని తెలిపినారు.. ఈ కౌన్సిలింగ్ నందు లాలాపేట సిఐ గారైన ఏవీ శివ ప్రసాద్ , ఎస్ఐ లు షేక్ హసీమ్ , ప్రవీణ గారు, విజయ్ కుమార్, బాలా నాయక్ స్టేషన్ సిబ్బంది హాజరుగా ఉన్నారు.

# తెలంగాణ యువ రచయిత డాక్టర్ గండు హరి కిషోర్ మహాన్...

## డిల్లీలో ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరి కిషోర్ కు అరుదైన పురస్కారాలు.... బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్ చేతుల మీదుగా భారతీయ పద్మ భూషణ్ , సాహిత్య సేవారత్న సమ్మాన్ అవార్డులను అందుకున్న డాక్టర్ గండు హరికిశోర్...



ఖమ్మం జూన్ 28**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లాకు చెందిన యువకుడికి దేశ రాజధాని హస్తిన లో రెండు అరుదైన పురస్కారాలు వరించాయి.. ఒకవైపు సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించిన తొలి యువకుడిగా మరోవైపు ఆస్ట్రాలజీ న్యూమరాలజీ ఫేస్ రీడింగ్ తనదైన విభాగాలలో అందేవేసిన చేయి వలె సుప్రసిద్ధ యువ ఆస్ట్రాలజిస్ట్ గా తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి అనేక అంతర్జాతీయ జాతీయ అవార్డులు పొందారు..తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ గండు హరి కిషోర్ 2011లోనేషనల్ సాంస్కృట్ యూనివర్సిటీ







తిరుపతిలో సంస్కృత పురాణ ఇతిహాస విభాగం శివపురాణం, ధార్మికతత్వాలు అనే అంశంలో భారతదేశంలోనే పిహెచ్ డి పట్టా పొందిన తొలి యువకుడుగా,తెలంగాణ బిడ్డ డాక్టర్ గండు హరికిషోర్ ఖ్యాతి గడించారు..సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించి, రచయిత, ఆస్ట్రాలజిస్ట్, న్యూమరాలజిస్ట్, ఫామిస్ట్, ఫేస్ రీడర్, విభాగాలలో నిష్ణాతులుగా అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన డాక్టర్ గండు హరి కిషోర్ కు దేశ రాజధాని ఢిల్లీలోనీ షాహ్ ఆడిటోరియంలో శనివారం ప్రపంచ సాంస్కృతిక అండ్ పర్యావరణ,పరిరక్షణ, కమిషన్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో భారతీయ పద్మభూషణ్, సాహిత్య సేవా రత్న సమ్మాన్ అవార్డును రిటైర్డ్ లెఫ్ట్ నెట్ కల్నల్ త్యాగి, బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్, రష్మీ సింగ్ ఐఎఎస్, చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు.. ఈ సందర్భంగా అవార్డుల గ్రహీత గండు డాక్టర్ గండు హరి కిషోర్ మాట్లాడుతూ..దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ సంస్థ 2 అవార్డులను తనకు వరించడం మాటల్లో చెప్పలేనిదని, నా సేవలు పట్ల ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. తనను వెన్నుగట్టి ప్రోత్సహిస్తున్న వారికి శ్రేయోభిలాషులకు, జర్నలిస్టులకు మిత్రులకు తన గురువులకు రాజకీయ విశ్లేషకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఇతర ఉన్నతాధికారులకు ఈ అవార్డును అందజేసిన ముఖ్య అతిథులకు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.. ప్రపంచ దేశాల నుంచి వివిధ విభాగాలలో నిష్ణాతులైన వారికి అందజేసే పురస్కారాలు మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరికిశోర్ కు వరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఘన స్వాగతం

### గుడ్డి మల్కాపురం మార్కెట్ యాడ్ ను మొయినాబాద్ కు తరలించాలని విన్నత పత్రం అందజేత పిఎసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి..... శాలలతో సన్మానం....మొయినాబాద్ మండలతాజా మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్ మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు....



చేవేళ్ల నియోజకవర్గం జూన్ 28 **(నేటి శుభోదయ):** ప్రజాప్రతి ప్రజల ప్రజా ప్రభుత్వం రేవంతన్న ప్రభుత్వం రైతుల సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ దయ్యం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం నాడు చివరి నుంచి వర్గంలో అధికారి కార్యక్రమానికి పాల్గొనడానికి వెళ్తున్న సందర్భంగా మైనబాధ



మండల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపీసీసీ కార్యదర్శి షాబాద్ దర్శన్, బాకారం మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్, పెద్ద మంగళారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాడి రాఘవరెడ్డి, చంద్రారెడ్డి షాపూర్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, శారద నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, మాజీ మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి, డైరెక్టర్ బాపన్న తెలంగాణ ఉద్యమకారుడు కుమ్మరి రమేష్, సదానందం గౌడ్, మాదాపురం విజయ్ రాజ్, గురల భాస్కర్ ఫిరంగి భాస్కర్ మాల రాజు, తదితరులు పాల్గొన్నారు

## గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి కారును బహుకరించిన చలపతి విద్యాసంస్థల అధిపతి చలపతి.ఆంజనేయులు

### కృతజ్ఞతలు తెలిపిన గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): ఈరోజు (28.06.2025)న జిల్లా పోలీస్ కార్యాలయంలో గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి చలపతి విద్యాసంస్థల తరపున ఆ సంస్థల అధిపతి, మాజీ ఎమ్మెల్య చలపతి.ఆంజనేయులు బహుకరించిన "నాలుగు చక్రాల నూతన మహీంద్రా కారు" ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్. మహేంద్ర కారును అందించిన దాత చలపతి. ఆంజనేయులు గారికి ధన్యవాదములు తెలిపి, పోలీస్ విభానికి కారును బహుకరించడం సంతోషకరమైన విషయం అని భవిష్యత్తులో మరిన్ని సహాయాలను పోలీస్ వారికి అందించి తద్వారా పోలీస్ వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. చలపతి విద్యాసంస్థల అధిపతి చలపతి .ఆంజనేయులు వాహనం యొక్క పత్రాలను, తాళాలను ఎస్పీ గారికి అందించగా, ఎస్పీ ఆంజనేయులు కి కృతజ్ఞతలు తెలిపినారు.

## గుంటూరు కలెక్టరేట్‌లో దిశ కమిటీ సమావేశం



**(నేటి శుభోదయం బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణా /ప్రకాశం): గుంటూరు కలెక్టరేట్‌లో దిశ కమిటీ సమావేశం భేటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఏపీలో కేంద్ర పథకాల అమలుపై సమీక్ష చేశాం గుంటూరు-విజయవాడ హైవే పనులు 93 శాతం పూర్తి,వినుకొండ-గుంటూరు హైవే ప్రతిపాదనలు సిద్ధం చేశాం. గుంటూరు-విశాఖ పోర్ట్ కనెక్టివిటీ పూర్తికావొచ్చింది జలజీవన్ పథకంతో రూరల్‌లో తాగునీటి సమస్యల పరిష్కారం చేస్తాం -కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

## జీహెచ్ఎంసీ ఆఫీసు వద్ద ఉద్రిక్తత





హైదరాబాద్: నగరంలోని జీహెచ్ఎంసీ ఆఫీసు వద్ద ఉద్రిక్తికర వాతావరణల నెలకొంది. హైదరాబాద్‌లో అన్నపూర్ణ క్యాంటీన్ పేరు మార్పు పై జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కార్యకర్తలు జీహెచ్ఎంసీ ఆఫీసు వద్దకు భారీ సంఖ్యలో చేరుకుని ధర్నాకు దిగారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి రెండు వైపులా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసలు చేస్తున్నారు. ఈ నిరసనల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆఫీసులోకి బీఆర్ఎస్ కార్యకర్తలకు అనుమతి నిరాకరించడంతో వారికి, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అనంతరం, ఆఫీసు గేట్లకు తాళం వేసి కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఎదుట బీఆర్ఎస్ కార్యకర్తలు, కార్పొరేటర్లు బైఠాయించి అన్నపూర్ణ క్యాంటీన్ ముద్దు.. ఇందిరమ్మ క్యాంటీన్ వద్దు అంటూ ప్లకార్డుల ప్రదర్శించి నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ..'హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారు. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశాం. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. పేరు మార్చాలని ఉదేశ్యం ఉంటే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చింది. ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తు వస్తారు.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టీ, ఓటింగ్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారు.. మరి అది కట్టింది ఎవరు?. తిమ్మిని బమ్మిని చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం' అని హెచ్చరించారు.

## గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట!

**అమరావతి,:** గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట లభించింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కాంట్రాక్ట్ వాటర్ వర్కర్స్ సమ్మెను తాత్కాలికంగా విరమించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన చర్చలలో జీవీఎంసీ గడువు కావాలని కోరింది. వర్కర్స్ డిమాండ్లను బుధవారం లోపు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. జీవీఎంసీ మాట తప్పితే.. శుక్రవారం నుంచి తిరిగి నిరవధిక సమ్మెకు వెళతాం అని యూనియన్లు హెచ్చరించాయి. తాత్కాలిక సమ్మె విరమణతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తిరిగి విధులకు హాజరుకానున్నారు. సిబ్బంది మొత్తం తమ తమ డ్యూటీలలో చేరేందుకు సిద్ధమయ్యారు. పంపింగ్, డిస్ట్రిబ్యూషన్‌కు సమయం పట్టే అవకాశం ఉంది. మంచినీటి సరఫరా పునరుద్ధరణకు నాలుగు నుంచి ఆరు గంటల సమయం పట్టనుంది. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో శుక్రవారం జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. రెండోరోజు చర్చలు సఫలం అయ్యాయి. విషయం తెలిసిన విశాఖ ప్రజలు ఆనందపడిపోతున్నారు. ఈరోజు సాయంత్రానికి నీరు అందనుంది. పంపింగ్ నుంచి డిస్ట్రిబ్యూషన్ వరకు కార్మికులు విధులు బహిష్కరించి.. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నిరవధిక సమ్మె కారణంగా విశాఖలోని మూడు లక్షల ఇంటి కులాయిలు సహా పలు కీలక పరిశ్రమలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దాదాపు 30 గంటలుగా పంపింగ్ ప్రక్రియ స్థంభించిపోవడంతో పలు కాలనీల ప్రజలు మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకున్న జీవీఎంసీ.. కార్మికుల డిమాండ్లకు ఒప్పుకుంది. త్వరలోనే డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది.

## హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ జులై 5న ప్రతిపక్షాల ర్యాలీ

నాగపూర్ (మహారాష్ట్ర : త్రిభాషా విధానంలో భాగంగా మహారాష్ట్ర ప్రభుత్వం హిందీని రుద్దేందుకు ప్రయత్నిస్తోంది. పాఠశాలల్లో హిందీ భాషను కచ్చితంగా చదివించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ భాషను ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం తీసుకోనున్న ఈ నిర్ణయాన్ని ఆ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హిందీ భాషను రుద్దడానికి వ్యతిరేకంగా వచ్చే నెల జూలై 5న ప్రతిపక్ష పార్టీలన్నీ నిరసనలకు పిలుపునిచ్చాయి. ఈ నిరసనల్లో ఎన్సిపి (ఎస్సిపి), మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్), శివసేన (యుబిటి) నేతలు పాల్గొనున్నట్లు ఎన్సిపి (ఎస్సిపి) పార్టీ నేత సుప్రియా సూలే శనివారం మీడియాకు వెల్లడించారు. ఈ విషయంపై ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో హిందీని బలవంతంగా రుద్దడమనేది మాకు చాలా ముఖ్యమైన సామాజిక సమస్య. రాజకీయ సమస్య కాదు. భాషా విద్య అనేది చాలా తీవ్రంగా పరిగణించవలసిన విషయం. నిపుణుల మార్గదర్శకత్వంతో మేము ముందుకు సాగుతాము. మరే ఇతర రాష్ట్రం కూడా ఈ విధంగా చర్యలు తీసుకోలేదు. మహారాష్ట్ర ప్రభుత్వమే ఎందు ఇంత పట్టుదలగా వ్యవహరిస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఒకరిని సంతోషపెట్టడానికి పిల్లల భవిష్యత్తును పాడుచేయలేము. జూలై 5న ర్యాలీ జరుగుతుంది. ఈ మార్చ్‌లో ఎన్సిపి పార్టీ పాల్గొంటుంది. విద్య అనేది మనకు చాలా తీవ్రమైన సమస్య. దీనిపై పోరాడతాము' అని ఆమె అన్నారు. కాగా, హిందీ భాషకు వ్యతిరేకంగా శివసేన (యుబిటి) నేత సంజరు రౌత్ వ్యతిరేకించారు. 'మేము ఏ భాషకు వ్యతిరేకం కాదు. హిందీని మేము ఎల్లప్పుడూ గౌరవిస్తాము. మా పార్టీ కూడా అనేక విధాలుగా హిందీని ఉపయోగిస్తుంది. కానీ త్రిభాషా విధానం కింద 4వ తరగతి వరకు మూడవ భాషను హిందీని తప్పనిసరి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పిల్లలపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. ఇది విద్యాపరమైన భాషాపరమైన సమస్య. అన్నీ పార్టీలు కలిసి ఈ సమస్యపై నిరసనలు చేయనున్నాయి. శివసేన (యుబిటి), ఎంఎన్ఎస్ జూలై 6,7 తేదీల్లో వేర్వేరుగా నిరసనలు చేయనున్నాయి. జూలై 5న అన్నీ పార్టీలు ఉమ్మడిగా నిరసనలకు పిలుపునిచ్చాయి' అని ఆయన అన్నారు.

# సీఎం రేవంత్‌కు జాగృతి తరపున అవినీతి చక్రవర్తి బిరుదు ఇస్తున్నాం: కవిత



**హైదరాబాద్, :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 20 నెలల్లో రూ.2 లక్షల కోట్ల అప్పు తెచ్చిన సీఎం రేవంత్‌కు శుభాకాంక్షలు. ఆర్ఈసీ సంస్థ నుంచి కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అప్పులు తీసుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో అప్పులు కడుతున్నారని సర్టిఫికెట్ ఇచ్చారు. 2030 వరకు కిస్తీలు కడతామని కేసీఆర్ చెప్పారు. దీనిపై రేవంత్ ప్రభుత్వం 2040 వరకు రీషెడ్యూల్ చేయాలని లేఖ రాసింది. మరో వైపు ఆర్ఈసీ సంస్థకు 2024 నుంచి కిస్తీలు కట్టడం లేదని ఆ సంస్థ లేఖ రాసింది. నాన్ పే కస్టమర్‌గా ప్రకటిస్తామని ఆర్ఈసీ సంస్థ ఆ లేఖలో తెలిపిందని..ఎమ్మెల్సీ కవిత అన్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కిస్తీలు కట్టకపోగా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదు..అని కవిత వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి జాగృతి తరపున అవినీతి చక్రవరి బిరుదు ఇస్తున్నాం. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం కాకుండానే కాంట్రాక్టు సంస్థలకు అడ్వాన్సులు చెల్లించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం సహా ఐదు గ్రామాలకు అన్యాయం జరుగుతుంది. 2024 జులై 6న ప్రగతి భవన్‌లో సీఎం చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ తర్వాతనే బనకచర్ల ప్రాజెక్టు పనులు ప్రారంభం అయ్యాయి. చంద్రబాబు తన అనుభవంతో గోదావరి, కావేరి లింక్ పేరుతో నీళ్లు తరలిస్తున్నారు. సీఎం రేవంత్ సర్కార్ మొద్దు నిద్రతో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది..అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# నిజమైన ప్రమాదం మతానికి కాదు తమిళనాడులోని ఎన్డీయే కూటమికి



**న్యూఢిల్లీ,:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గురువారం (జూన్ 269న) బీజేపీ-ఏఐఏడిఎంకేలపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మతం ప్రమాదంలో ఉందని పదే పదే చెబుతూ రాష్ట్ర ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మధురైలో జరిగిన మురుగన్ సమావేశం తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అక్కడ అనేక మంది కమలం పార్టీ నాయకులు కులం, మతం పేరుతో తమిళనాడు ప్రజలను విభజించడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ పార్టీ జాతీయ, ప్రజా కేంద్రీకృత అంశాలను హైలైట్ చేస్తుండగా.. బీజేపీ, అన్నా డీఎంకే పార్టీలు మతంపై దృష్టి పెట్టాయని సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. ఇక, ప్రజలను ఆకర్షించడానికి వారు మిస్డ్ కాల్స్ లాంటి జిమ్మిక్కులను ప్రయత్నించారని సీఎం స్టాలిన్ తెలిపారు. అది పని చేయకపోవడంతో.. వారు ఇప్పుడు దేవుని పేరును దుర్వినియోగం చేయడం ప్రారంభించారని ఆరోపించారు. కానీ ఇది తమిళనాడు, పెరియార్ భూమి.. రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమి మోసపూరితమైన భక్తికి పడిపోరని చెప్పారు. అన్ని మతాల సంక్షేమం కోసం డీఎంకే ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. గత నాలుగు సంవత్సరాలలో 3,000 దేవాలయాలకు కుంభాభిషేకం నిర్వహించామని తెలిపారు. చర్చిలు, మసీదుల అభివృద్ధి కోసం రూ. 84 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. మత రాజకీయాలు చేస్తున్న వారు దీనిని సహించలేకపోతున్నారు.. మురుగన్ సదస్సులో పెరియార్- అన్నాదురై అవమానించబడినా.. అన్నాడీఎంకే పార్టీ మౌనంగా ఉండటాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. అయితే, ఎన్డీయే కూటమిని మనం ఇప్పుడు ఆపకపోతే, రేపు వారు తమిళనాడును కుల, మతల మధ్య చిచ్చు పెట్టి అధికారంలోకి వస్తారని సీఎం ఎంకే స్టాలిన్ హెచ్చరించారు. బీజేపీ- అన్నా డీఎంకే కూటమికి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రాలపై భారం పడేలా రూపొందించబడ్డాయని ఆరోపించారు. తమిళనాడుకు రావాల్సిన రూ. 1.70 లక్షలు నిధుల్లో.. 40 శాతం రాష్ట్రం భరించాల్సిందేన్నారు. బీజేపీ పాలిన రాష్ట్రాలు కానీ వాటికి నిధులు సరిగ్గా ఇవ్వబడవు అని గతంలో ఓ కేంద్రమంత్రి అన్నారని గుర్తు చేశారు. కాగా, నిజమైన ప్రమాదం మతానికి కాదు, తమిళనాడులోని ఎన్డీయే కూటమికే అని ఎంకే స్టాలిన్ వెల్లడించారు.

# ముఖ్యమంత్రి స్థానంపై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు




హైదరాబాద్: తెలంగాణలో ముఖ్యమంత్రి స్థానంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మూడేళ్లు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారు.. ఆయన దిగిపోయాక నేను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తాను అంటూ కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేసి కేసీఆర్ కూతురు మినహా ఆమెకు ఉన్న అర్హత ఏంటి? అని ప్రశ్నించారు. తాజాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కోసం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. వచ్చే ఐదేళ్ల కోసం ఇప్పటకే తన అప్పీల్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ముందు ఉంచారు. వచ్చే తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావాలనే టార్గెట్‌తో నేను పనిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగా రేవంత్ దిగిపోయాక.. నేను ముఖ్యమంత్రి స్థానం కోసం ప్రయత్నిస్తాను. ప్రజల దగ్గర అప్లికేషన్ పెడతాను. బీఆర్ఎస్ ప్రభుత్వం అంతా ఫోన్ ట్యాపింగ్‌తోనే నడిచింది. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరు ఏం చేస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిఘా పెట్టారు. నా ఫోన్ ట్యాప్ అయిందని చాలా సార్లు చెప్పారు.. పోలీసులే మాకు చెప్పేవారు. గత పదేళ్లు బీఆర్ఎస్.. పరిపాలనను గాలికొదిలేసి ఫోన్ ట్యాపింగ్ మీదే పడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ట్యాపింగ్‌తోనే పరిపాలన చేశారు. భార్యాభర్తలు మాట్లాడుకునే విషయాలు రికార్డు చేశారు. కవిత వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి. కవిత ఓవరాక్షన్ చేస్తున్నారు.. అంత అవసరం లేదు. కేసీఆర్ కూతురు మినహా మీకు ఉన్న అర్హత ఏంటి. కేసీఆర్, కేటీఆర్ రిజెక్ట్ చేసినా పొలిటికల్ ఇమేజ్ కోసం కవిత ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ స్థాయి ఒక్కటే. వారిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తే అర్థం ఉంది.. కవిత స్థాయి ఏంటి?. కవిత ఒక మాఫియా డాన్ అయిపోయింది. ఆమె వల్ల కేజ్రీవాల్, సిసోడియా ఖతమైపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధు 5,6 నెలలకు వేసేవారు. మా ప్రభుత్వంలో 9 రోజుల్లోనే 9వేల కోట్లు జమ చేసాం. వారు చేయలేని పని కాంగ్రెస్ చేసిందనే అసూయతో హరీష్ రావు మాపై విమర్శలు చేస్తున్నారు' అంటూ వ్యాఖ్యలు చేశారు.ు

# ఆందోళనల్లో 8 మంది మృతి.. 400 మందికిపైగా గాయాలు



కెన్యా : బుధవారం కెన్యా వీధుల్లో జరిగిన నిరసన ప్రదర్శనల్లో ఎనిమింది మంది మృతి చెందారు. 400 మందికి పైగా గాయాలయ్యాయి. ఈ విషయాన్ని కెన్యా జాతీయ మానవ హక్కుల కమిషన్ (కెఎన్‌సిహెచ్ఆర్) వెల్లడించింది. గతేడాది జూన్ 25న కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ప్రజలపై మరిన్ని ఆర్థికభారాలు మోపే విధంగా బిల్లును తెచ్చారు. ప్రజలపై విపరీతంగా పన్నులు మోపే ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రజలందరూ నిరసనలకు దిగారు. ఈ నిరసనల్లో 39 మంది మృతి చెందారు. 360 మంది గాయాలపాలయ్యారు. గతేడాది జరిగిన రోజును స్మరించుకోవడానికి ప్రజలు జూన్ 25 బుధవారం వీధుల్లోకొచ్చి నిరసన చేశారు. నిరసనకారుల్ని అదుపు చేయడానికి పోలీసులు జలఫిరంగులను, భాష్పవాయువును ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ముళ్ల కంచెలతో బారికేడ్లను ఏర్పాటు చేశారు. పార్లమెంటుకు వెళ్లే మార్గాలన్నీ బ్లాక్ చేశారు. ఈ ఆందోళనల్లో ఎక్కువగా యువకులే పాల్గొన్నారు. యువకుల ఆందోళనలతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆందోళనల్లో పాల్గొన్నవారిలో ఎనిమిది మృతి చెందారు. ఈ ఆందోళనల్లో పోలీసు అధికారులు, జర్నలిస్టులకు తీవ్ర గాయాలయ్యాయి.

# ఆ ఐదింటిలో... టాప్-10లో భారత్

## కీలక సాంకేతిక రంగాల పోటీలో ముందంజ

## ఏఐ, అంతరిక్ష విభాగాల్లో మెరుగైన స్థానం

## హార్వర్డ్ కెన్నడీ స్కూల్ నివేదికలో వెల్లడి



స్పెషల్ డెస్క్ : కీలకమైన ఐదు ప్రధాన సాంకేతిక రంగాల్లో భారత్ టాప్-10లో చోటు సంపాదించింది. ఈ రంగాల్లో ప్రపంచంలోని 25 ప్రధాన దేశాల సామర్థ్యాలను తెలియజేస్తూ హార్వర్డ్ కెన్నడీ స్కూల్‌కు చెందిన బెల్ఫర్ సెంటర్ ఫర్ సైన్స్అండ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇండెక్స్' అనే సూచీని రూపొందించింది. ఏఐ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్స్, అంతరిక్షం, క్వాంటమ్ టెక్నాలజీ విభాగాల్లో దేశాల తయారీ సామర్థ్యం, సాంకేతిక పురోగతి, ప్రభుత్వ నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరుల వంటి అంశాల ఆధారంగా దేశాలకు స్థానాలు కేటాయించారు.

### ఏఐలో దూసుకుపోతూ..

కృత్రిమ మేధ విభాగంలో భారత్ దూసుకుపోతోందని చెప్పాలి. దేశంలో ఏఐ వినియోగం.. అమెరికా, యూకేలతో పోలిస్తే ఎక్కువగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారుల్లో 90% మంది ఏదో ఒక విధంగా ఏఐని వాడుతున్నారు. దేశంలో ఏఐ యూజర్ల సంఖ్య 72 కోట్లు దాటింది. 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇండెక్స్' ఏఐ విభాగంలో జపాన్ , తైవాన్ , దక్షిణ కొరియా కంటే మనం ముందున్నాం. బయో టెక్నాలజీ రంగంలో ప్రపంచంలో భారత్ అగ్రదేశాల సరసన చోటు దక్కించుకుంది. వ్యాక్సిన్ల ఉత్పత్తిలో మనమే ప్రపంచంలో నంబర్ వన్. ఈ సూచీలోని బయోటెక్నాలజీ విభాగంలో ఫ్రాన్స్, తైవాన్ , దక్షిణ కొరియాలను మనం అధిగమించాం

### సిలికాన్ వేఫర్ల ఉత్పత్తిలో..

సెమీకండక్టర్ల తయారీలో వాడే సిలికాన్ వేఫర్ల ఉత్పత్తిలో ప్రపంచంలో మనం మూడో స్థానంలో ఉన్నాం. ప్రపంచ చిప్ వినియోగంలో 10 శాతం వాటా భారత్ కైవసం చేసుకుంది. చిప్ డిజైన్ సౌకర్యాలలో ప్రపంచంలో 7% మాత్రమే భారత్ కలిగి ఉన్నప్పటికీ.. ప్రపంచంలోని డిజైన్ ఇంజనీర్లలో దాదాపు 20% మంది భారత్‌లోనే ఉన్నారు. వీరిలో అత్యధికులు యూఎస్, యూరప్ సంస్థల కోసం పనిచేస్తున్నారు. ఈ సూచీలో సెమీకండక్టర్స్ విభాగంలో మనం ఫ్రాన్స్‌కంటే ముందున్నాం.

### 5వ అతిపెద్ద సంస్థగా ఇస్రో

అంతరిక్ష పరిశోధనలో ప్రపంచంలో 5వ అతిపెద్ద సంస్థగా ఇస్రో చోటు సంపాదించింది. ప్రపంచంలో మొదటి ప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక 'మంగళ్‌యాన్' ప్రాజెక్టు ద్వారా అంగారకుడిపైకి అడుగుపెట్టిన దేశం భారత్. ఈ సూచీలో అంతరిక్ష విభాగంలో జపాన్ , దక్షిణ కొరియా, తైవాన్ కంటే మనదేశం ముందుంది. క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించి అత్యధిక పేటెంట్లకు దరఖాస్తు చేసిన దేశాల్లో మనదేశం 9వ స్థానంలో ఉంది. ఈ సూచీలో క్వాంటమ్ టెక్నాలజీలో తైవాన్, దక్షిణ కొరియాలను భారత్ మించిపోవడం గమనార్హం.

### ఏయే అంశాల ఆధారంగా స్కోర్‌ను నిర్ణయించారంటే...

**ఏఐ**

టాప్ మోడల్స్ కచ్చితత్వం, డేటా, ఆల్గరిథమ్స్, కంప్యూటింగ్ పవర్, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు.

**బయోటెక్నాలజీ**

జన్యు ఇంజనీరింగ్, ఔషధాల తయారీ, వ్యాక్సిన్ పరిశోధన, వ్యవసాయ సాంకేతికత, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, భద్రత, ఆర్థిక వనరులు.

**సెమీకండక్టర్స్**

అసెంబ్లింగ్, టెస్టింగ్, ఎక్విప్‌మెంట్, తయారీ-ఫ్యాబ్రికేషన్ , చిప్ డిజైన్ - టూల్స్, ప్రత్యేక ముడిపదార్థాలు-వేఫర్స్, నియంత్రణ, అంతర్జాతీయంగాస్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు.

**స్పేస్**

రిమోట్ సెన్సింగ్, టెలికమ్యూనికేషన్స్, పొజిషనింగ్-నావిగేషన్-టైమింగ్, సైన్స్- అంతరిక్ష పరిశోధన, దేశీయంగా అంతరిక్ష ప్రయోగ సామర్థ్యం, నియంత్రణ, అంతర్జాతీయంగా స్థానం, మానవ వనరులు, ఆర్థిక వనరులు

**క్వాంటమ్**

క్వాంటమ్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్ , సెన్సింగ్,ప్రభుత్వ విధానాలు, అంతర్జా తీయంగా స్థానం, మానవ వనరులు, భద్రత, ఆర్థిక వనరులు.

# రోదసిలోకి శుభాన్ష్ శుక్లా

## ఘనంగా రెండో అడుగు రెండో భారతీయునిగా రికార్డు



న్యూఢిల్లీ: భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12 గంటలు దాటి ఒక నిమిషం. అమెరికాలో ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్. పదేపదే వాయిదాల అనంతరం, దేశమంతా ఊపిరి బిగబట్టి మరీ ఎదురుచూస్తున్న చరిత్రాత్మక క్షణాలు ఎట్టకేలకు రానే వచ్చాయి. యాగ్జియం-4 మిషన్ వాణిజ్య మిషన్‌ను వెంట తీసుకుని స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటికే యాగ్జియం-4 క్యాప్సూల్ రాకెట్ నుంచి విడివడింది. మొత్తమ్మీద 10 నిమిషాల్లోనే భూమికి 200 కి.మీ. ఎగువ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. మిషన్ పైలట్‌గా 140 కోట్ల పై చిలుకు భారతీయుల ఆకాంక్షలను మోసుకుంటూ మన వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా (39) సగర్వంగా రోదసిలోకి ప్రవేశించారు. రాకేశ్ శర్మ తర్వాత 41 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం అంతరిక్షంలో అడుగు పెట్టిన రెండో భారతీయునిగా నిలిచారు. మర్చిపోలేని ఆ క్షణాలను రోదసి నుంచే దేశవాసులందరితో పంచుకుని మురిసిపోయారు. 'ప్రియమైన నా దేశవాసులారా! నమస్తే' అంటూ భుజాన త్రివర్ణ పతాకం ధరించి భావోద్వేగానికి లోనయ్యారు. అంతరిక్ష ప్రవేశ యాత్ర అద్భుతంగా సాగిందంటూ సంభ్రమాశ్చర్యాల నడుమ పేర్కొన్నారు. జైహింద్, జై భారత్ అంటూ రోదసి సాక్షిగా నినదించారు. శుభాన్షు స్వస్థలం లఖ్‌నవూ నుంచి ప్రయోగాన్ని ఆద్యంతం వీక్షించిన ఆయన తల్లిదండ్రులు ఆనందాశ్రువులు రాల్చారు. తమ కుమారుడు చరిత్ర సృష్టించాడంటూ పరవశించిపోయారు. కేంద్ర మంత్రివర్గం ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో సమావేశమై శుభాన్షు ఘనతను ప్రస్తుతించింది. దేశపతాకను ఆయన అత్యున్నత స్థాయిలో రెపరెపలాడించారంటూ ప్రశంసించింది. రాజకీయ తదితర రంగాల ప్రముఖులు తదితరుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అంతరిక్షంలో 28 గంటల ప్రయాణం అనంతరం యాగ్జియం-4 మిషన్ భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం దాదాపు 4:30 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానం అవనుంది. అనంతరం మరో ముగ్గురు సహచర వ్యోమగాములు మిషన్ కమాండర్, నాసా ఆస్ట్రోనాట్ పెగ్గీ విట్సన్, మిషన్ స్పెషలిస్టులు స్లవోస్ ఉజ్నాన్‌స్కీ విస్నియెవ్‌స్కీ (పోలండ్), టైబర్ కపు (హంగరీ)తో కలిసి శుభాన్షు ఐఎస్ఎస్‌లోకి ప్రవేశిస్తారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారతీయునిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు. యాగ్జియం-4 ఇస్రో, నాసా సంయుక్త మద్దతుతో రూపొందిన వాణిజ్య అంతరిక్ష యాత్ర.

### మిషన్ గ్రేస్ మిస్టర్ శుక్స్

ఐఎస్ఎస్‌లో ఉన్నంతకాలం శుభాన్షును శుక్స్ అనే సంకేత నామంతో పిలవనున్నారు. అలాగే తమ యాగ్జియం-4 వ్యోమనౌకకు కూడా వ్యోమగాములు నలుగురూ గ్రేస్ అని పేరు పెట్టుకున్నారు. విజయవంతంగా అంతరిక్షంలో చేరిన అనంతరం వారు ఈ మేరకు వెల్లడించారు. "ఓపికతో వేచి చూసేవారికి అంతా మంచే జరుగుతుంది. గ్రేస్ సిబ్బంది తొలి యాత్రను దేవుడు అన్నివిధాలా వెంట ఉండి నడిపించు గాక" అంటూ యాగ్జియం-4 బృందానికి స్పేస్ ఎక్స్ శుభాకాంక్షలు తెలిపింది.

వందేమాతరం నుంచి...

### 'యూ హి చలా చల్' దాకా

అంతరిక్ష యాత్రకు బయల్దేరే ముందు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడానికి, ప్రశాంతంగా ఉండటానికి వ్యోమగాములు తమకు నచ్చిన సంగీతాన్ని, పాటలను ఆస్వాదించడం ఆనవాయితీ. అలా యాగ్జియం-4 యాత్రకు బయల్దేరే ముందు శుభాన్షు హృతిక్ రోషన్ హీరోగా నటించిన 'ఫైటర్' సినిమాలోని తనకెంతో ఇష్టమైన వందేమాతరం పాటను విన్నారు. ఐఎస్ఎస్‌లో ఆస్వాదించేందుకు వీలుగా పలు పాటలతో కూడిన ప్లే లిస్ట్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులో షారుక్ ఖాన్ నటించిన 'స్వదేశ్' సినిమాలోని సూపర్‌హిట్ రోడ్డు పాట 'యూ హి చలా చల్ రాహీ, కిత్నీ హసీం హై ఏ దునియా (అలా సాగిపో యాత్రికా, ఈ ప్రపంచమెంత అందమైనదో!) తదితర పాటలు అందులో ఉన్నాయి. ప్రయోగానికి ముందు శుభాన్షు ఎక్స్ పోస్టులో ఈ మేరకు వెల్లడించారు. యాదృచ్ఛికంగా స్వదేశ్ సినిమాలో షారుక్ కూడా నాసా సైంటిస్టు కావడం విశేషం.

### చిన్ననాటి కల సాకారం!

గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా. అంతరిక్షంలో ప్రవేశించి, ఐఎస్-ఎస్‌లో అడుగుపెట్టబోతున్న ఆయన పేరు దేశమంతటా మార్మోగిపోతోంది. మానవసహిత అంతరిక్ష యాత్ర దిశగా భరత జాతి కంటున్న ఎన్నో ఏళ్ల కలకు ఎట్టకేలకు రెక్కలు తొడిగిన ఆయన, ఆ క్రమంలో తన చిన్ననాటి కలను కూడా విజయవంతంగా నెరవేర్చుకున్నారు. రాకేశ్ శర్మ అంతరిక్షంలో కాలుమోపిన ఏడాదికి, అంటే 1985లో ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో శుభాన్షు జన్మించారు. బాల్యంలో ఒక ఎయిర్ షో చూసినప్పటి నుంచే ఆకాశంపై మనసు పారేసుకున్నారు. విమానాలు, వాటి వేగం, వాటి శబ్దాలు తన బుల్లి మనసులో శాశ్వతంగా తిష్ట వేసుకుపోయాయి. పైలట్ కావాలని అప్పుడే తీర్మానించుకున్నారాయన. నేషనల్ డిఫెన్స్ అకాడెమీలో చేరి తన కల నిజం చేసుకున్నారు. 2006లో భారత వాయుసేనలో చేరారు. పదేళ్ల పై చిలుకు కెరీర్‌లో 2 వేల గంటల పైచిలుకు ఫ్లయింగ్ అవర్స్ అనుభవం ఆయన సొంతం. సుఖోయ్-30 ఎంకేఐ, మిగ్-29తో పాటు జాగ్వార్, డోర్నియర్-228 వంటి పలు యుద్ధ విమానాలు నడిపారు. ప్రస్తుతం గ్రూప్ కెప్టెన్‌గా చేస్తున్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి ఏరోస్పేస్‌లో ఎంటెక్ చేశారు. 2027లో ఉద్దేశించిన గగన్‌యాన్ మిషన్ కోసం 2019లో కేంద్రం ఎంపిక చేసిన నలుగురు ఆస్ట్రొనాట్ల బృందంలో శుభాన్షు ఒకరు. అంతరిక్ష యాత్ర నిమిత్తం తొలుత బెంగళూరులో, తర్వాత రష్యాలో గగారిన్ కాస్మోనాట్ శిక్షణ కేంద్రంలో కఠోరమైన శిక్షణ పొందారు. యాగ్జియం-4 మిషన్‌కు పైలట్‌గా కీలక బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఏకాగ్రత, సునిశిత బుద్ధి తిరుగులేనివని సహచర వ్యోమగాములు కూడా కితాబిచ్చారు.

### అలా ఎన్‌డీఏలోకి

శుభాన్షు పేరు ఇప్పుడిలా దేశమంతా మారుమోగుతోందంటే ఆయన ఎన్‌డీఏలో చేరి వాయుసేన పైలట్ కావడమే ప్రధాన కారణం. అయితే ఎన్‌డీఏలో శుభాన్షు ప్రవేశం అనుకోకుండా జరిగిందని ఆయన తండ్రి గుర్తు చేసుకున్నారు. "శుభాన్షు స్కూల్‌మేట్స్ ఎన్‌డీఏ పరీక్ష రాసేందుకు దరఖాస్తు ఫారాలు తీసుకొచ్చారు. కానీ వారిలో ఒకరికి వయోపరిమితి దాటిపోయింది. దాంతో శుభాన్షును రాస్తావా అని అడిగాడు. మావాడు వెంటనే సరేనన్నాడు. అలా పరీక్ష రాసి ఎన్‌డీఏకు సెలక్టయ్యాడు" అంటూ వివరించారు. తమకైతే శుభాన్షు సివిల్స్ రాసి కలెక్టర్ కావాలని ఉండేదని వెల్లడించారు.

### తల్లిదండ్రుల ఆనంద నృత్యం

శుభాన్షు అంతరిక్షయాత్రను వీక్షించి ఆయన తల్లిదండ్రులు ఉప్పొంగిపోయారు. యాగ్జియం-4 ప్రయోగాన్ని లఖ్‌నవూలో శుభాన్షు విద్యాభ్యాసం చేసిన సిటీ మాంటెసొరీ స్కూల్లో ప్రత్యక్షప్రసారం ద్వారా వారు వీక్షించారు. యాత్ర విజయవంతం కాగానే తోటివారందరితో కలిసి భాంగ్రా నృత్యం చేస్తూ ఆనందం పంచుకున్నారు. ప్రాంగణమంతా చప్పట్లతో, 'హిప్ హిప్ హుర్రే', 'భారత్‌మాతా కీ జై' నినాదాలతో మార్మోగిపోయింది. తమకివి మరపురాని క్షణాలని శుభాన్షు తండ్రి శంభూ శుక్లా అన్నారు. "ఇవి ఆనందాశ్రువులు. ఇంతకన్నా మాట్లాడేందుకు నాకు మాటలే రావడం లేదు" అని తల్లి ఆశా చెప్పారు. తన కొడుకు ఇలాంటి ఘనత సాధిస్తాడని ముందే తెలుసన్నారు. యాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ ప్రయోగానికి ముందు కుమారునికి ఆమె వర్చువల్‌గా చక్కెర కలిపిన పెరుగు తినిపించి నోరు తీపి చేశారు. తమ విద్యార్థి భారత కీర్తిని అంతరిక్షం దాకా చేర్చాడంటూ స్కూలు టీచర్లు తదితరులు కూడా హర్షం వెలిబుచ్చారు.

### నాడు 'సారే జహా సే అచ్ఛా'

స్క్వాడ్రన్ లీడర్ రాకేశ్ శర్మ తర్వాత రోదసిలోకి ప్రవేశించిన రెండో భారతీయునిగా శుభాన్షు శుక్లా నిలిచారు. సోవియట్ యూనియన్ సల్యూట్-7 స్పేస్ మిషన్‌లో భాగంగా రాకేశ్ శర్మ 1984లో 8 రోజుల పాటు అంతరిక్ష యాత్ర చేయడం తెలిసిందే. అక్కడినుంచి భూమి ఎలా కన్పిస్తోందన్న అప్పటి ప్రధాని ఇందిర ప్రశ్నకు బదులుగా 'సారే జహా సే అచ్ఛా' అంటూ రాకేశ్ శర్మ ఇచ్చిన భావోద్వేగపూరిత సమాధానంతో జాతి యావత్తూ ఉప్పొంగిపోయింది.

### ప్రయోగానికి ముందూ సమస్యలే

యాగ్జియం-4 ప్రయోగ వేళ సమీపించగానే సహచర వ్యోమగాములతో కలిసి శుభాన్షు నెల రోజుల క్వారెంటైన్ నుంచి బయటికొచ్చారు. ఒక్కొక్కరుగా వ్యోమనౌకలోకి ప్రవేశించారు. రాకెట్ తాలూకు ఒక తీగ వేలాడుతుండటంతో పాటు పలు సమస్యలను గమనించి అప్పటికప్పుడు సరిచేశారు. మే 29న జరగాల్సిన ఈ ప్రయోగం రాకెట్ సమస్యలతో పదేపదే వాయిదా పడుతూ వచ్చింది.

### 14 రోజులు, 60 ప్రయోగాలు

శుభాన్షు తన ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో 14 రోజుల పాటు గడుపుతారు. ఈ సందర్భంగా భారరహిత స్థితిలో వారు దాదాపు 60 ప్రయోగాలు నిర్వహిస్తారు. వాటిలో ఆహారం, పౌష్టికత సంబంధిత ప్రయోగాలు కూడా ఉన్నాయి. వాటిని నాసో మద్దతుతో ఇస్రో, కేంద్ర బయోటెక్నాలజీ శాఖ రూపొందించాయి. శుభాన్షు కోసం ఇస్రో ఏడు ప్రయోగాలను సిద్ధం చేసి ఉంచింది. సూక్ష్మభార స్థితిలో మెంతులు, పెసలు ఎలా మొలకెత్తుతాయో ఆయన పరీక్షించి చూడనున్నారు.

### ప్రధానితో, పిల్లలతో మాటామంతి

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి ప్రధాని మోదీతో శుభాన్షు మాటామంతి జరపనున్నారు. అలాగే పలు స్కూళ్లకు చెందిన విద్యార్థులతో పాటు అంతరిక్ష రంగ నిపుణులు, సంస్థల సీఈఓలు, దిగ్గజాలతో కూడా ఆయన తన అనుభవాలను పంచుకుంటారు.

### క్యారెట్ హల్వా, మామిడి రసం

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) భారతీయ వంటకాల ఘుమఘుమలాడనుంది. భారత పాక ప్రావీణ్యానికి అద్దం పట్టే కూరలు, అన్నం, మామిడి రసం వంటివాటిని శుభాన్షు ఐఎస్-ఎస్‌కు వెంట తీసుకెళ్లారు. "తనకు క్యారెట్, పెసరపప్పు హల్వా అంటే చాలా ఇష్టం. వాటితోపాటు మరెన్నో మా ఇంటి రుచులను వెంట తీసుకెళ్లాడు. తోటి వ్యోమగాములకు కూడా రుచి చూపిస్తానని చెప్పాడు" అని శుభాన్షు సోదరి శుచి తెలిపా రు. ఇతర వ్యోమగాములు పప్రికా పేస్ట్ (హంగరీ), ఫ్రీజ్-ఫ్రైడ్ పైరోజీస్ (పోలండ్) వంటి వంటకాలను తమతో పాటు తీసుకెళ్లారు.

### నింగిని నెగ్గి, తారలు తాకి

### శుభాన్షుకు వాయుసేన అభినందనలు

యాగ్జియం-4 మిషన్‌ను భారత్‌కు ఓ అద్వితీయానుభూతిగా వాయుసేన అభివర్ణించింది. "వాయుసేన యోధుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా చరిత్రాత్మక అంతరిక్ష యాత్రకు శ్రీకారం చుట్టారు. నింగిని నెగ్గుతూ తారల్ని తాకుతూ దేశ గౌరవాన్ని, ప్రతిష్టను తనతోపాటు సగర్వంగా అంతరిక్షంలోకి మోసుకెళ్లారు" అంటూ అభినందించింది. ఆయన ప్రొఫైల్ ఫొటోను షేర్ చేసింది. 'నీలిదుస్తుల్లో (వాయుసేన యూనిఫాంను ఉద్దేశించి) శిక్షణ, చుక్కలకేసి పయనం' అంటూ అందమైన క్యాప్షన్ జోడించింది. 'ఈ అద్భుత యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాం' జాతీయ పతాకంలోని మూడు రంగులతో కూడిన అక్షరాలతో మరో సందేశాన్ని పోస్టు చేసింది.

### కేంద్ర మంత్రివర్గం అభినందనలు

### దేశ ఆకాంక్షలను మోసుకెళ్లారు: మోదీ

యాగ్జియం-4 మిషన్ విజయవంతం కావడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. 140 కోట్ల పై చిలుకు భారతీయుల ఆశలు, ఆకాంక్షలను శుభాన్షు తనతో పాటు అంతరిక్షంలోకి మోసుకెళ్లారన్నారు. "ఐఎస్ఎస్‌లో అడుగు పెట్టిన తొలి భారతీయునిగా నిలవనున్న గ్రూప్ కెప్టెన్ శుక్లాకు, ఇతర వ్యోమగాములకు శుభాభినందనలు" అంటూ ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆయన సారథ్యంలో కేంద్ర మంత్రివర్గం సమావేశమై శుభాన్షుకు అభినందనలు తెలిపింది. యాగ్జియం-4 యాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించింది. ఈ మేరకు మంత్రివర్గం ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర సమాచార ప్రసార మంత్రి అశ్వినీ వైష్ణవ్ చదివి విన్పించారు.

### సగర్వంగా ఆకాశాన్ని ముద్దాడారు: ఖర్గే

శుభాన్షు సగర్వంగా ఆకాశాన్ని ముద్దాడారంటూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గేఅభినందించారు. ఆయన యాత్ర సఫలమవాలన్నారు.

నేటి శుభోదయ

ఆదివారం - 28 - జూన్ - 2025

# జస్ట్ ఎంజాయ్ బాస్..
## కంగారు ఎందుకు అంటున్న ముద్దుగుమ్మ





ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండటం తప్పు లేదు గానీ.. ఆ గోలలో పడి పర్సనల్ లైఫ్ ఎంజాయ్ చేయడం మరిచిపోతుంటారు హీరోయిన్లు. అవకాశాలు వస్తున్నాయి కదా అని.. అస్సలు రెస్ట్ తీసుకోరు. కానీ తాను మాత్రం ఆ టైప్ కాదంటున్నారు జాన్వీ కపూర్. లండన్ వీధుల్లో ఈ భామ రచ్చకు సోషల్ మీడియా అంతా షేక్ అయిపోతుంది.

చేసిందే ఒక్క .. కానీ తెలుగులో కావాల్సినంత గుర్తింపు తెచ్చుకున్నారు జాన్వీ కపూర్. దేవర లో తంగం పాత్రతో బాగానే చేరువయ్యారు ఈ బ్యూటీ. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది లో నటిస్తున్నారు. బాలీవుడ్ కంటే తెలుగులోనే ఈ భామకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. పెద్దితో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో చేరిపోవాలని చూస్తున్నారు జాన్వీ. పెద్ది సెట్స్‌పై ఉండగానే.. అల్లు అర్జున్, అట్లీ లోనూ జాన్వీకి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. ఇందులో మృణాళ్, దీపికతో కలిసి నటించబోతున్నారు జాన్వీ. మరోవైపు హిందీలోనూ బిజీగానే ఉన్నారు ఈ భామ. కెరీర్‌లో ఇంత బిజీగా ఉన్నా.. పర్సనల్ లైఫ్ మాత్రం మిస్ అవ్వరు ఈ బ్యూటీ. తాజాగా

లండన్‌లో చెల్లి ఖుషీ, బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహారియాతో కలిసి ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు జాన్వీ.కొన్నేళ్లుగా శిఖర్ పహారియాతో డేటింగ్ చేస్తున్నారు జాన్వీ. ఈ మధ్య ప్రియుడుతో కలిసి లండన్ వెళ్లారు జాన్వీ. ఈ ఇద్దరి ఫోటోలు వైరల్ అవుతున్నాయిప్పుడు. ఓవైపు లతో బిజీగా ఉంటూనే.. మరోవైపు పర్సనల్ లైఫ్‌కి ఇవ్వాల్సిన టైమ్ ఇస్తున్నారు జాన్వీ. ఈ బ్యాలెన్సింగ్ చాలా మంది హీరోయిన్లకు రాదు.. అందులో త్వరగానే ఆరితేరిపోయారు జాన్వీ కపూర్.




# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్





ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి

సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మి దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్- తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా వివాన్ అనే సినిమాలో కూడా తమన్నా నటిస్తోంది. ఇవి చేస్తూనే టాలీవుడ్, కోలీవుడ్ లో మరిన్ని సినిమాలను లైన్ లో పెట్టడానికి తమన్నా కథలు వింటూ చాలా బిజీగా ఉంటోంది.

# అందంతోనే కాదు..
## యాక్షన్‌తోనూ అదరగొడతారు



హీరోయిన్స్ అనగానే నటనతో పాటు.. గ్లామర్ సన్నివేశాలు, పాటల్లో నాజూకు స్టెప్పులు, వయ్యారాల తళుకులు.. చాలామందికి ఇవే గుర్తొస్తాయి. ఈ ట్రెండ్‌ను పక్కనబెట్టి యాక్షన్ చిత్రాలకు సై అంటూ ప్రేక్షకుల్ని అలరించేందుకు ముస్తాబవుతున్నారు. హీరోలకు ఏమాత్రం తీసిపోమంటూ పోరాటాలు చేస్తున్నారు. మరి ఆ నటీమణులు ఎవరు.. వాళ్ల వైలెంట్ సినిమాలేంటో ఈ మహిళా దినోత్సవం వేళ ఓ లుక్కేద్దాం

### ఘాటీగా అనుష్క

'మిస్ శెట్టి.. మిస్టర్ పొలిశెట్టి'లో అన్వి పేరుతో మాస్టర్ చెఫ్‌గా నవ్వులు పూయించారు అనుష్క . ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమైంది. క్రిష్ దర్శకత్వంలో 'ఘాటి' అంటూ పలకరించబోతున్నారు. 'నేరస్తురాలిగా మారిన ఓ బాధితురాలి కథ' అంటూ ఈ చిత్ర బృందం కథను పరిచయం చేస్తూ ఓ వీడియో విడుదల చేసింది. ఇందులో అనుష్క వైలెంట్‌గా కనిపించింది. కథానాయిక జీవితంలోని కఠినమైన కోణాల్ని ఆవిష్కరించే ఈ కథకి మానవత్వం, మనుగడ, విముక్తి తదితర అంశాల్ని మేళవించి ఓ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నారు. ఏప్రిల్ 18న విడుదల కానుంది.

### రక్కయిగా నయనతార



అందాల తార నయనతార ఎలాంటి కథలోనైనా ఆకట్టుకుంటూ అలరిస్తుంది. ఇప్పుడు కుమార్తె కోసం పోరాటం చేసేందుకు రెడీ అయ్యింది. కూతురే తన ప్రపంచంగా బతుకుతున్న ఓ తల్లి.. ఆ బిడ్డ ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసి.. మృగాళ్లను ఎదుర్కొనేందుకు యుద్ధానికి సిద్ధమంది. ఒక చేతిలో కొడవలి, మరోవైపు బల్లెం పట్టుకుని భీకరంగా పోరాడేందుకు ముందుకు దూకింది. మరి ఆమె కథేంటి? తన కూతురుకు వాటిల్లిన ముప్పేంటో తెలుసుకోవాలంటే సెంథిల్ నల్లసామి తెరకెక్కిస్తున్న 'రక్కయి' చూడాల్సిందే. ఏప్రిల్ 14న ఈ చిత్రం వచ్చే అవకాశం ఉంది

### రివాల్వర్ రీటాతో కీర్తిసురేశ్



ఒకవైపు గ్లామర్ పాత్రలు చేస్తూనే... మరోవైపు కథానాయిక ప్రాధాన్యమున్న కథలతోనూ అలరిస్తున్నారు కీర్తిసురేశ్ . రివాల్వర్ పట్టుకొని దొంగలతో యుద్ధానికి రెడీ అయింది ఈ భామ. రివాల్వర్ రీటా అనే యాక్షన్ సినిమాలో రా ఏజెంట్‌గా కనిపించనుంది. అసలు కీర్తి రివాల్వర్ రీటాగా మారడానికి కారణమేంటో తెలియాలంటే మార్చి 30న విడదలయ్యే ఈ సినిమా చూడాల్సిందే.

### మా ఇంటి బంగారంగా సమంత



వరుస యాక్షన్ కథలతో స్క్రీన్‌పై కనిపించి జోష్ పెంచుతోంది సమంత . ఇటీవలే యాక్షన్ సిరీస్ 'సిటడెల్: హన్నీబన్ని'తో వావ్ అనిపించింది. ఇప్పుడు మరో విభిన్నమైన కథతో సొంత నిర్మాణ సంస్థలో ఓ యాక్షన్ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఓ గృహిణి తుపాకీ పట్టుకొని పోరాటం చేస్తే ఎలా ఉంటుందో 'మా ఇంటి బంగారం'లో చూపనుంది. మరి ఈ గృహిణి కథేంటి? ఎందుకు అంత వైలెంట్‌గా మారిందో తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే. సామ్ టైటిల్ మినహా దర్శకుడు, సాంకేతిక బృంద వివరాలు పంచుకోలేదు. తన నిర్మాణ సంస్థ 'ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్'పై రూపొందుతున్న తొలి చిత్రమిదే కావడం విశేషం. వీళ్లే కాదు.. గతంలోనూ చాలామంది నటీమణులు యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను అలరించారు. బాలీవుడ్‌లోనూ యాక్షన్ చిత్రాల్లో హీరోయిన్‌లు ఔరా అనిపించారు. ఇప్పటివరకు బీటౌన్‌లో ఎంతోమంది యాక్షన్ సన్నివేశాల్లో సత్తా చాటారు. కృతి సనన్ (హీరోపంతి), దీపికా పదుకొణె (పఠాన్), కత్రినా కైఫ్ (ఏక్ థా టైగర్), తాప్సీ (నామ్ షబానా), రాణీ ముఖర్జీ (మర్దానీ 2), సోనాక్షి సిన్హా (అకీరా)ల్లో యాక్షన్ మోడ్‌లో అదరగొట్టారు.

# రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టేలా అమ్మడి ప్లాన్..?



కన్నడ పరిశ్రమలో ఆరేళ్ల క్రితమే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది అందాల భామ రుక్మిణి వసంత్. హిందీలో అప్ స్టార్స్ అనే సినిమాలో ఎన్.జి.ఓ గర్ల్ గా కనిపించిన రుక్మిణి కన్నడలో బర్బల్ ట్రియాలజీ కేస్ 1 ఫైండింగ్ వజ్రముని సినిమాలో నటించింది. ఆ సినిమాలో రుక్మిణిని చూసి రక్షిత్ శెట్టి సప్త సాగరాలు దాటి సినిమాలో ఛాన్స్ పట్టేసింది. సప్త సాగరాలు దాటి రెండు భాగాల్లో రుక్మిణి వసంత్ యాక్టింగ్ అదరగొట్టేసింది. సినిమాలో ఆమెను చూసిన యూత్ ఆడియన్స్ అంతా ఆమెకు ఫిదా అయ్యారు. సప్త సాగరాలు దాటి సినిమా తర్వాత రుక్మిణి వసంత్ సౌత్ ఆడియన్స్ కి హాలిలిట్ ఫేవరెట్ అయ్యింది. అమ్మడికి వరుసగా ఇతర భాషల నుంచి ఛాన్స్ లు వస్తున్నాయి. ఇప్పటికే తమిళ్ లో విజయ్ సేతుపతితో ఏస్ సినిమా చేసిన రుక్మిణి వసంత్ శివ కార్తికేయన్ తో మదరాసి సినిమాలో కూడా అవకాశం అందుకుంది. ఇక తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో వచ్చినా ఆ సినిమా ఎవరు పట్టించుకోలేదు. లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. నీల్ తో సినిమా అది కూడా ఎన్టీఆర్ లాంటి స్టార్ తో ఛాన్స్ అంటే అది మామూలు విషయం కాదు. తప్పకుండా రుక్మిణి సౌత్ సినిమాల్లో తన ఇంపాక్ట్ గట్టిగా చూపించేలా ఉందని అనిపిస్తుంది. తనకు యూత్ ఆడియన్స్ లో ఏర్పడిన క్రేజ్ చూస్తే సరిగ్గా ఒక్క బ్లాక్ బస్టర్ పడితే ఇక అమ్మడిని తీసుకెళ్లి టాప్ ప్లేస్ లో పెట్టేలా ఉన్నారు. ఆల్రెడీ కన్నడ నుంచి వచ్చి రష్మిక టాలీవుడ్ ని మాత్రమే కాదు పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ సెన్సేషన్ గా మారింది. ఇక ఇప్పుడు రష్మిక తర్వాత రుక్మిణి అదే రేంజ్ ఫాం కొనసాగించాలని చూస్తుంది. రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టే ప్లానింగ్ లో భాగంగానే రుక్మిణి స్టార్ ఛాన్స్ లు పట్టేస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా తప్పకుండా రుక్మిణికి ఆ ఛాన్స్ ఉందనే అనిపిస్తుంది. రుక్మిణి వసంత్ చేస్తున్న ఎన్టీఆర్ సినిమా బ్లాక్ బస్టర్ కొడితే మాత్రం అమ్మడికి ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు. ఇదే కాదు మరో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ కూడా లైన్ లో ఉన్నట్టు తెలుస్తుంది.



# ట్రెండింగ్‌లో యానిమల్ బ్యూటీ త్రిప్తి..
## కలిసొచ్చే కాలం అంటే ఇదేనేమో



స్పిరిట్ రిలీజ్ అయ్యి, రిజల్ట్ వచ్చేదాకా ట్రెండింగ్‌లోనే ఉంటుంది త్రిప్తి దిమ్రి పేరు. అంతకు మించి మారుమోగిపోతుంది దీపిక పదుకోన్ పేరు. సెట్ అయిన కాంబినేషన్ల కన్నా, కాన్‌ఫ్లిక్ట్ వచ్చిన సందర్భాలను గట్టిగా గుర్తుంచుకుంటారు మనవారు.

సందీప్ రెడ్డి వంగా స్పిరిట్‌లో హీరోయిన్‌గా ఛాన్స్ దక్కించుకున్నారు త్రిప్తి దిమ్రి. సందీప్ రెడ్డి వంగా స్పిరిట్‌లో హీరోయిన్‌గా ఛాన్స్ దక్కించుకున్నారు త్రిప్తి దిమ్రి. అదృష్టం అంటే ఇదేనంటూ, గతంలో ఆమె ఈ ప్రాజెక్టు గురించి చెప్పిన విషయాలను గుర్తుచేసుకుంటున్నారు నెటిజన్లు. యానిమల్ ప్రమోషన్లలో ఉన్న త్రిప్తికి... సందీప్‌రెడ్డి వంగా నెక్స్ట్ ప్రాజెక్ట్ స్పిరిట్‌లో మీరున్నారట కదా అనే క్వశ్చన్ ఎదురైంది. అంత పెద్ద ప్రాజెక్టులో ఉండాలనుకోవడం అత్యాశే అవుతుంది. అయినా బ్యాక్ టు బ్యాక్ నాకు సందీప్ అవకాశాలు ఎందుకిస్తారు? అసలుఉ ఇస్తారా? అని ఎదురుప్రశ్నించారు త్రిప్తి. ఇప్పుడు ఈ విషయాన్నే రీకాల్ చేసుకుంటున్నారు నెటిజన్లు. ఆమె ఊహల్లో కూడా లేని విషయం నిజమైంది. కలిసొచ్చే కాలం అంటే ఇదేనంటూ మాట్లాడుకుంటున్నారు. అంతే కాదు, త్రిప్తికి నచ్చిన హీరోయిన్ గురించి కూడా డిస్కషన్ మొదలుపెట్టేశారు. తనకు దీపిక పదుకోన్ అంటే చాలా ఇష్టమని ఇంతకు ముందు చెప్పారు త్రిప్తి. దీపిక లు చూసి, ఆమెలా హెయిర్ కట్ చేయించుకునేదాన్ననీ అన్నారు. ఆ మాటలన్నీ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. సంకల్పం, స్వయంకృషితో త్రిప్తి చాలా ఎదిగారంటూ ప్రశంసిస్తున్నారు. స్పిరిట్‌లో ప్రభాస్ పక్కన దీపిక చేయాల్సిన రోల్‌లో త్రిప్తి నటిస్తున్న విషయం తెలిసిందే.



# లెజెండరీ నటి పాత్రకు కియారా న్యాయం చేయగలదా?





బాలీవుడ్ ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టింది. 'సాహిబ్ బివి ఔర్ గులాం', 'దిల్ ఏక్ మందిర్', 'ఫూల్ ఔర్ పత్తర్', 'పకీజా' లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది. తెరపై ప్రతి పాత్రలోనూ తన ఆత్మను, మనసును అంకితం చేసింది మీనా కుమారి. కానీ జీవితాంతం ప్రేమ కోసమే పోరాడింది. తనకంటే 37 సంవత్సరాలు పెద్దవాడైన చిత్రనిర్మాత కమల్ అమ్రోహిని వివాహం చేసుకుంది. కానీ అప్పటికే అతడికి పెళ్లైపోయింది. ఈ పెళ్లితో ఆమె జీవితాన్నే కోల్పోయింది. జీవితంలో దుఃఖం, వేదన తప్ప మరేమి దక్కలేదు. పకీజా సినిమాకు దర్శకత్వం వహిం చింది కమల్ ఆమ్రోహీ. పకీజా రిలీజ్ కు 15 ఏళ్లు పట్టడానికి కారణం కూడా వారిమధ్య సంబధం దెబ్బతినమేనని నివేదికలు చెబుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఇద్దరు విడాకులతో వేరయ్యారు. అటుపై మద్యానికి బానిసై ఆరోగ్యం క్షిణించి సినిమా విడుదలైన రెండు నెలలకు 37 ఏళ్ల వయసులోనూ కన్ను మూసింది. నటిగా 90 చిత్రాలకు పైగా చేసింది. కమల్ ఆమ్రోహీ కుటుంబం ఇప్పుడామె బయోపిక్ తో ఘనమైన నివాళి అర్పించాలని చూస్తోంది. ఇప్పటికే మీనా కుమారి పాత్రకోసం కియారా అద్వారిని ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. మీనా పాత్రకు కియారా అన్ని రకాలుగా సరిపోతుంది అన్న భావన వ్యక్తమవుతోంది. మరి ఆమె ఎంట్రీ వాస్తవం ఎంతో తెలియాలి. ఈ బయోపిక్ లో నటిస్తే గనుక కియారా అద్వాణీ ఇమేజ్ మారి పోతుంది. నటిగా సరికొత్త ప్రయాణానికి ఆస్కారం ఉంటుంది. అయితే ఈ పాత్రకు కియారా సరిపోతుందా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఎంపిక కరెక్ట్ కాదనే వాదనా తె రపైకి వస్తోంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620